www.vaarthavedhikasurya.com

RNI NO :TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సొల్లేటి గోవర్ధనాచారి 9848246781

పోలోజు శ్రీనివాసాచారి 9985389183




| తెలంగాణ<br>TELANGANA | సంపుటి : 1<br>VOLUME : 1 | సంచిక : 252<br>ISSUE : 252 | శుక్రవారం, ఫిబ్రవరి 6, 2026<br>FRIDAY, FEBRUARY 06, 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి<br>EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు : 8<br>PAGES : 8 | వెల : 5-00<br>RS : 5-00 |
|---|---|---|---|---|---|---|


## మేఘాలయలోని బొగ్గుగనిలో భారీ పేలుడు..

- 16 మంది కార్మికులు మృతి
- లోపలే చిక్కుకున్న మరికొంతమంది
- బొగ్గుగనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు గుర్తింపు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

7 లో..



## రాజ్యసభకు చిరంజీవి...?

- సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీలో చర్చ
- జూన్ లో నలుగురు ఎంపీల పదవీ విరమణ
- జనసేన నుంచి తెరపైకి చిరంజీవి పేరు



**విజయవాడ, ఫిబ్రవరి 5, వార్త వేదిక సూర్య :** ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి 20 నెలల పాలన పూర్తి చేసుకుంది. ప్రజల్లో ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే టిడిపి శ్రేణులు గట్టిగానే ఢీకొడుతున్నాయి. వారితో పోల్చుకుంటే జనసేన నేతలు స్పందించడం లేదు. దీనిపైనే చర్చ నడుస్తుండగా పార్టీ శ్రేణులకు గట్టి సంకేతాలు పంపారు పవన్ కళ్యాణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గట్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. వారిద్దరి మధ్య కీలక రాజకీయ చర్చలు జరిగాయి. అయితే ఇటీవల ఢిల్లీ వెళ్లి వచ్చారు పవన్ కళ్యాణ్. కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. అయితే హోం శాఖ మంత్రి అమిత్ షాను కలవడం మాత్రం కొత్త చర్చకు దారితీసింది. రాజ్యసభ పదవి కోసమే పవన్ ఢిల్లీ

మిగతా 2 లో



ఐదు కారిడార్లలో 76.4 కిలోమీటర్ల నిర్మాణం

# మెట్రో 2పై గుడ్ న్యూస్..

- రూ.24,269 కోట్లు అంచనా వ్యయం
- ట్రాఫిక్ సమస్య మరింత తగ్గే అవకాశం
- హైదరాబాద్ లో మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్న మెట్రో సేవలు
- ఇప్పటికే పరిపాలనా అనుమతులు మంజూరు చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, (వార్త వేదిక సూర్య)** హైదరాబాద్ నగరవాసులకు మెట్రో గుడ్‌న్యూస్ చెప్పింది. రెండో విడత విస్తరణకు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చింది. మొత్తం ఐదు కారిడార్లలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు మార్గాలను నిర్మించనున్నారు. నాగోల్-శంషాబాద్.. రాయదుర్గం-నియోపోలిస్..ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట.. మియాపూర్-పటాన్‌చెరు.. ఎల్బీ నగర్-హయత్ నగర్ మార్గాల్లో మెట్రో అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టుకు రూ.24,269 కోట్ల అంచనా వ్యయం అవుతుందని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరుగుతున్న జనాభా.. దాని వల్ల పెరుగుతున్న ట్రాఫిక్‌ను పెరగకుండా ఉంచేందుకు ఈ మెట్రో రెండో దశ విస్తరణ చాలా కీలకంకానుంది.హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై బిగ్ అప్‌డేట్ వచ్చింది. మెట్రో విస్తరణలో భాగంగా రెండో దశలో మొత్తం 76.4 కిలోమీటర్ల మేర కొత్త మార్గం నిర్మించనున్నారు. హైదరాబాద్ నగరవాసులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడంతోపాటు.. నగరంలోని మరిన్ని ప్రాంతాలకు మెట్రో రైలును విస్తరించేందుకు ఈ హైదరాబాద్ మెట్రో ఫేజ్-2ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మెట్రో విస్తరణ జరిగితే.. లక్షలాది మంది నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. మెట్రో ఫేజ్-2కు సంబంధించి హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్

మిగతా 2 లో

## గ్రూప్ 1 ఉద్యోగులకు ఊరట

- సింగిల్ జడ్జి తీర్పును కొట్టేసిన హైకోర్టు డివిజన్ బెంచ్
- పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగినట్లు ఆధారాలు లభించలేదని వెల్లడి
- 563 మంది అభ్యర్థుల భవిష్యత్‌పై తొలిగిపోయిన నీలినీడలు




**హైదరాబాద్, ఫిబ్రవరి 5 వార్త వేదిక సూర్య :** తెలంగాణ రాష్ట్రంలో గత కొంత కాలంగా ఉత్కంఠ రేపుతున్న గ్రూప్-1 నియామకాల ప్రక్రియపై ఎట్టకేలకు న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది. ఈ వివాదంలో తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ భారీ ఊరట లభించింది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా ఫలితాలు, ర్యాంకుల విషయంలో గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును కొట్టేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ సంచలన తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో

మిగతా 2 లో

## మావోయిస్టులకు ఎదురుదెబ్బ



- బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్, ఎస్పీ జితేందర్ యాదవ్ ఎదుట పన్నెండు మంది లొంగుబాటు
- ఆయుధాలు,జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు స్వాధీనం
- 12 మందిపై 54 లక్షల రివార్డు

2 లో..

## పంచాయతీలకు కేంద్రం శుభవార్త

- 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల
- తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదల
- త్వరలో బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ
- గ్రామాల్లో అభివృద్ధి పనులకు కొత్త ఊపిరి
- నూతన పాలకవర్గాలకు తొలగిన అడ్డంకులు

2 లో..



## సీఎం సభ ఎన్నికల కోడ్ ఉల్లంఘన




2 లో..

- ఈసీ తక్షణమే చర్యలు తీసుకోవాలి
- నిధులివ్వకపోగా చిల్లర మాటలు మాట్లాడారు
- రేవంత్ వన్నీ డైవర్షన్ పాలిటిక్స్
- మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు.

## రేవంత్‌రెడ్డి చేతగాని దద్దమ్మ..

గజ్వేల్ అభివృద్ధి ప్రదాత కేసీఆర్

మనల్ని మంచిగా చూసుకునే వాళ్లకే ఓటెయ్యాలి

రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే చాలు బూతులు

బీఆర్ఎస్ ను మళ్లీ గెలిపించుకోవాలి

మాజీ మంత్రి హరీశ్ రావు

గజ్వేల్ నియోజకవర్గం ప్రజ్ఞాపూర్‌లో ఎన్నికల ప్రచారం

2 లో..



## రేవంత్ ఒక జాతిని టార్గెట్ చేస్తున్నారు

రాజకీయంగా ఎదుర్కోలేక వెలమలపై విమర్శలు



- ఎమ్మెల్యే సంజయ్ కు క్లీన్ చిట్ ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం
- స్పీకర్ తన నిర్ణయాన్ని మార్చుకోవాలి
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

2 లో..

# సీఎం సభ ఎన్నికల కోడ్ ఉల్లంఘన

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**నల్గొండ, ఫిబ్రవరి 5, వార్త వేదిక సూర్య :** మిర్యాలగూడలో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సభ పూర్తిగా నీతి మాలిన రాజకీయాలకు నిదర్శనమని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా, శంకుస్థాపనలు చేస్తూ హడావుడి చేశారని ఆరోపించారు. ఇది స్పష్టమైన కోడ్ ఉల్లంఘన అని, దీనిపై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం హోదాలో వచ్చి ఒక్క రూపాయి నిధి కూడా ప్రకటించకుండా, అదే చిల్లర మాటలు, అదే భూతులు మాట్లాడి వెళ్లారని విమర్శించారు. మిర్యాలగూడ సభలో తమ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావుపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి రాజకీయా లు మొత్తం డివర్షన్ పాలిటిక్స్ అని, ప్రజలు ఆయన మాటలను అసహ్యించుకుంటున్నారని జగదీష్ రెడ్డి అన్నారు. డైవర్షన్ చేయడంలో రేవంత్ రెడ్డి దిట్ట అని వ్యాఖ్యానించారు. సీఎం మాటలను ఆహా ఓహో అంటూ వత్తాసు పలుకుతూ కొన్ని మీడియా సంస్థలు వార్తలు రాస్తున్నాయని విమర్శించారు.

తెలంగాణ చరిత్రలో ఇంత చెత్త ముఖ్యమంత్రి ఎవరూ ఉండరని, రేవంత్ రెడ్డి ఓ పనికిరాని సీఎం అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడే రైతు బంధు ఇస్తామని చెప్పడం మోసపూరిత రాజకీయమని ఆరోపించారు. రైతు బంధు అనేది రైతుల హక్కు అని, తప్పనిసరిగా ఇవ్వాల్సిన నిధులను ఇప్పటివరకు మూడు సార్లు ఎగ్గొట్టారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయనే కారణంతోనే మరోసారి రైతులను మభ్యపెట్టేందుకు రైతు బంధు ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆరోపించారు. ఇవన్నీ మోసపు మాటలేనని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి చెప్పుతో కొట్టినట్టు సమాధానం ఇవ్వాలని ప్రజలకు జగదీష్ రెడ్డి పిలుపునిచ్చారు.

# రేవంత్ ఒక జాతిని టార్గెట్ చేస్తున్నారు

## జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, ఫిబ్రవరి5, వార్త వేదిక సూర్య :** రాజకీయంగా ఎదుర్కొలేకనే వెలమ జాతిని సీఎం రేవంత్ టార్గెట్ చేశారు.అన్ని మర్యాదాలు అతిక్రమించి సీఎం మట్లాడటం సరైన పద్దతి కాదు. జగిత్యాల ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వటమంటే రాజ్యాంగాన్ని అవమానించటమేనని జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. సంజయ్ కి నీతి, నిజాయితీ ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని అన్నారు. సీఎంగా ప్రమాణం చేసినప్పుడు ఏ బేధభావం లేకుండా అందరినీ గౌరవిస్తానని ప్రమాణం చేశారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రజలకు మాటిచ్చారు. కానీ అవన్నీ మరిచి పోయి ఒక జాతిని టార్గెట్ చేయటం సరికాదు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేకనే ఇలా ఒక జాతిపై విషం చిమ్ముతున్నారు. సీఎం తప్పకుండా ఇలాంటి వైఖరిని మార్చుకోవాల్సి ఉంది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోనే ఆయన కాంగ్రెస్ లో చేరిన విషయం ప్రజలందరికీ తెలుసు. గాంధీ భవన్ లో అఫిషియల్ గా మీటింగ్ లకు హాజరవుతున్నారని అన్నారు. జగిత్యాలలో మున్సిపల్ అభ్యర్థులకు 30 మందికి కాంగ్రెస్ భీ ఫామ్ లు కూడా ఇచ్చారు. అలాంటి వ్యక్తికి స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వటం సరికాదు. రాజ్యాంగ పరంగా ఉన్న హక్కులను ఒక్కొక్కటి గా తుంగలో తొక్కటం...భవిష్యత్ తరాలకు మంచిది కాదు.వెంటనే స్పీకర్ తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నానని అన్నారు..

### వివిధ జాగృతి అద్యాయన కమిటీలతో కవిత భేటీ

గురువారం రెండో రోజు తెలంగాణ జాగృతి అధ్యయన కమిటీలతో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశం అయ్యారు. గురువారం బీసీ, యూత్, రెవెన్యూ రిఫార్మ్స్, కల్చరల్ కమిటీలతో సమావేశం అయ్యారు. మొదటి రోజు (బుధవారం) తెలంగాణ ఉద్యమకారులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ కమిటీలతో సమావేశం పూర్తి అయింది.
తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సబ్బండ వర్గాల వికాసం, సామాజిక తెలంగాణ సాధన కోసం 50 అధ్యయన కమిటీలను తెలంగాణ జాగృతి ఏర్పాటు చేసింది. కమిటీల నివేదికలతో పాటు వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు, నిపుణుల సూచనలతో రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన బ్లూ ప్రింట్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సిద్ధం చేస్తున్నారు.

# పంచాయతీలకు కేంద్రం శుభవార్త

## 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి5, వార్త వేదిక సూర్య :** తెలంగాణలో గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఈ క్రమంలో తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదలయ్యాయి. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి..కేంద్ర ఆర్థిక శాఖతో సంప్రదింపులు జరపడంతో ఈ నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఈ నిధులు కొత్త ఊపిరి పోయనున్నాయి. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడం, నూతన పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడంతో సాంకేతిక అడ్డంకులు తొలగిపోయాయి. గతంలో పంచాయతీల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధుల విడుదలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఎన్నికైన ప్రజాప్రతినిధులు సర్పంచ్‌లు ఉంటేనే ఈ నిధులను నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి బదిలీ చేస్తారు. ఇటీవల ఎన్నికలు ముగియడంతో ఈ ప్రక్రియ పూర్తయింది.. పంచాయతీలకు అందిన ఈ నిధులను ప్రధానంగా మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా అవసరాల కోసం రాష్ట్ర సర్కార్ ఖర్చు చేయనుంది.



# గ్రూప్ 1 ఉద్యోగులకు ఊరట

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే నియామక పత్రాలు అందుకున్న 563 మంది భవిష్యత్‌పై నీలినీడలు తొలగిపోయాయి.

### సింగిల్ జడ్జి తీర్పుపై డివిజన్ బెంచ్ బ్రేక్

గతంలో ఈ కేసును విచారించిన హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్, మార్చి 10న వెలువరించిన తుది మార్కుల జాబితాను , మార్చి 30న ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ జాబితాను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సమాధాన పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో అన్ని పేపర్లను తిరిగి మూల్యాంకనం చేయాలని లేదా సాధ్యం కాకపోతే పరీక్షను మళ్లీ నిర్వహించాలని సింగిల్ జడ్జి ఆదేశించారు. అయితే ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సమగ్ర విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం, సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేస్తూ నియామకాలు సక్రమమేనని స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహణలో ఎక్కడా అవకతవకలు జరిగినట్లు ఆధారాలు లేవని ప్రక్రియ పారదర్శకంగానే జరిగిందని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. విచారణ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్ రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. మూల్యాంకనంలో ఎటువంటి తప్పులు జరగకూడదనే ఉద్దేశంతో ప్రతి పేపర్‌ను ఇద్దరు వ్యక్తుల చేత మూల్యాంకనం చేయించినట్లు ఆయన కోర్టుకు వివరించారు. పరీక్షా కేంద్రాల సంఖ్య పెరగడం, పరిపాలనాపరమైన వెసులుబాటు కోసమే ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్లు జారీ చేశామని, ఇందులో ఎటువంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. అంతేకాకుండా పరీక్షల్లో కాపీయింగ్ జరిగినట్లు ఎటువంటి ఆరోపణలు లేవని ఆయన గుర్తు చేశారు. అభ్యర్థుల తరఫున వాదించిన సీనియర్ న్యాయవాది డి ప్రకాష్ రెడ్డి, పరీక్షల్లో అర్హత సాధించలేని వారే కోర్టుకు ఆశ్రయించారని ఆరోపించారు. రెండు హాల్‌టికెట్ల విధానం గురించి పరీక్షకు ముందే కమిషన్ వెల్లడించినప్పకీ, అప్పుడు స్పందించని అభ్యర్థులు ఫలితాలు వచ్చాక అభ్యంతరాలు తెలపడం చెల్లదని ఆయన వాదించారు.

### అభ్యర్థుల్లో హర్షాతిరేకాలు

ఈ తీర్పు జనవరి 22నే వెలువడాల్సి ఉన్నప్పటికీ తీర్పు కాపీ సిద్ధం కాకపోవడంతో ధర్మాసనం దీనిని వాయిదా వేసింది. ఎట్టకేలకు గురువారం వెలువడిన ఈ తీర్పుతో 563 మంది అభ్యర్థుల కుటుంబాల్లో ఆనందం నెలకొంది. 2024 అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించిన ఈ మెయిన్స్ పరీక్షపై పడిన న్యాయపరమైన చిక్కులను తాజా తీర్పుతో వీడిపోయాయి.

# మెట్రో 2పై గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి

తాజాగా ఒక ప్రకటనను రిలీజ్ చేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.24,269 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ హైదరాబాద్ మెట్రో ఫేజ్–2లో భాగంగా కొత్తగా మరో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాలు ఏర్పాటు కానున్నాయి. ఇక ఈ మెట్రో ఫేజ్–2 నిర్మాణానికి ఇప్పటికే తెలంగాణ సర్కార్.. పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. అంతేకాకుండా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన రిపోర్ట్‌ను కూడా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఇక ఈ మెట్రో ఫేజ్–2 నిర్మాణం కోసం కావాల్సిన 2787 ఎకరాల భూమిని సేకరించేందుకు ఈ ఏడాది జనవరిలోనే రాష్ట్ర మంత్రివర్గం భారీగా నిధులు కూడా మంజూరు చేసింది.

### నాగోల్–శంషాబాద్ కారిడార్

మరోవైపు.. ఈ రెండో దశలో 5 కొత్త కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. నాగోల్ నుంచి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వరకు 36.6 కిలోమీటర్ల మేర కొత్తగా మెట్రో రైలు పరుగులు తీయనుంది. ఈ మార్గంలో 24 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికులు.. రోడ్లపై ఉండే ట్రాఫిక్ భయం లేకుండా మెట్రోలోనే ఎయిర్‌పోర్టుకు చేరుకునే అవకాశం ఉంటుంది. ఈ నాగోల్–శంషాబాద్ ఎయిర్‌పోర్టు మార్గంలో ఎక్కువ భాగం ఎలివేటెడ్ మార్గాన్నే నిర్మించనుండగా.. కొంత భాగం భూగర్భంలో 1.6 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు.

### రాయదుర్గం–కోకాపేట్ నియోపోలిస్ కారిడార్

మరోవైపు.. రాయదుర్గం నుంచి కోకాపేట్ నియోపోలిస్ వరకు మరో కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నారు. 11.6 కిలోమీటర్ల ఈ మార్గంలో మొత్తం 8 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ రాయదుర్గం– కోకాపేట్ నియోపోలిస్ కారిడార్ నిర్మాణం పూర్తి అయితే.. ఐటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారికి భారీ ఉపశమనం కలగనుంది. ఈ ప్రాంతాల్లో ఆఫీసులు ఉన్నవారికి.. మెట్రో అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది.

### ఎంజీబీఎస్–చాంద్రాయణగుట్ట కారిడార్

ఇక మరో కారిడార్‌లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణ చేయనున్నారు. 7.5 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ మార్గంలో 6 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి. ఈ మార్గం పూర్తి అయితే పాతబస్తీలో ఉన్న ప్రాంతాలకు కూడా మెరుగైన మెట్రో కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుంది.

### మియాపూర్–పటాన్‌చెరు కారిడార్

మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు మరో కారిడార్‌ను విస్తరించనున్నారు. 13.4 కిలోమీటర్ల మేర ఉండే ఈ కారిడార్‌లో 10 మెట్రో స్టేషన్లను నిర్మించనున్నారు. ముంబై హైవేపై ఇప్పటికే ఉన్న నాగోల్–మియాపూర్ మార్గాన్ని మరింత దూరం విస్తరించనురు.

### ఎల్‌బీ నగర్–హయత్‌నగర్ కారిడార్

ఎల్‌బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు రెండో దశ మెట్రో విస్తరణలో భాగంగా మరో కారిడార్ అందుబాటులోకి రానున్నాయి. 7.1 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ కారిడార్‌లో 6 స్టేషన్లను నిర్మించనున్నారు. మియాపూర్–ఎల్బీ నగర్ రెడ్ లైన్ మార్గాన్ని మరింత విస్తరించి.. విజయవాడ హైవేపై ఈ ఎల్బీనగర్–హయత్‌నగర్ కారిడార్ ఏర్పాటు కానుంది. ఈ 5 కారిడార్లలో మెట్రో అందుబాటులోకి వస్తే.. రోడ్లపై వాహనాల రద్దీ భారీగా తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మెట్రో రెండో దశ ప్రాజెక్టు పూర్తయి.. హైదరాబాద్ శివార్ల వరకు కూడా కనెక్టివిటీ జరిగితే.. ఆయా ప్రాంతాల్లో నివసించే ఉద్యోగులకు ప్రయోజనం కలగనుంది.

# బీజేపీకి గెలిపిస్తే రూ.500 కోట్లు తెస్తా

## కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మున్సిపాలిటీలకు వరదలా నిధులు తీసుకొస్తా

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**జమ్మికుంట, ఫిబ్రవరి 5, వార్తవేదిక సూర్య :** మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే రాష్ట్రానికి రూ.500 కోట్ల నిధులు తీసుకొస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలైనందున కేంద్రం తాజాగా రూ.259 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తాను చొరవ తీసుకోవడంవల్లే నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. తమకు మోసపు మాటలు చెప్పడం చేతకాదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా దొంగ హామీలు ఇవ్వలేమని చెప్పారు. మాట ఇచ్చామంటే తప్పకుండా నెరవేర్చి తీరుతామని అన్నారు. హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే ఢిల్లీకి పోయి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి హుజూరాబాద్ పట్టణం రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. హుజూరాబాద్ లో మినీ స్టేడియం నిర్మాణం కోసం కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు కల్పించడంవల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. ఎన్నికలైన వెంటనే స్టేడియం నిర్మాణం పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటానని, ఎవరు అడ్డు వస్తారో చూస్తానని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు హుజూరాబాద్ పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ ఎర్రం మహేశ్ సహా స్థానిక నేతలంతా సభకు హాజరయ్యారు.

# రాజ్యసభకు చిరంజీవి...?

మొదటి పేజీ తరువాయి

వెళ్లారని ప్రచారం జరిగింది. ఈ ఏడాది జూన్లో ఏపీ నుంచి నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని.. టిడిపికి చెందిన సానా సతీష్ పదవీ విరమణ చేయనున్నారు. గతంలో నాలుగు రాజ్యసభ పదవులకు గాను.. బిజెపి, టిడిపి రెండు పదవులు చొప్పున తీసుకున్నాయి. జనసేనకు రాజ్యసభలో ఇంతవరకు ప్రాతినిధ్యం లేదు. అందుకే ఈసారి తమకు చాన్స్ ఇవ్వాలని కోరేందుకు పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లినట్లు ఒక ప్రచారం అయితే మాత్రం జరిగింది.అయితే ఈరోజు సీఎం చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ రాజ్యసభ పదవుల కోసమేనన్న చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జనసేనకు ఒక రాజ్యసభ పదవి ఖాయమని తెలుస్తోంది. ప్రధానంగా లింగమనేని రమేష్ పేరు వినిపిస్తోంది. కానీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ చిరంజీవి పేరు తెరపైకి తెస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చిరంజీవిని రాజ్యసభకు పంపితే లాభనష్టాలు గురించి వారిద్దరూ చర్చించుకున్నట్లు కూడా టాక్ నడుస్తోంది. అయితే రాజకీయాలకు దూరంగా.. సినిమాల్లో బిజీగా ఉన్నారు చిరంజీవి. అందుకే ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందనేది తెలియాలి.

# సీఎం చంద్రబాబు పై బ్లేమ్ గేమ్ కోసం వైసీపీ సభ

## మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**నంద్యాల. ఫిబ్రవరి 5, :** రాయలసీమ పేరుతో నెల్లూరు కు నీళ్లు తరలించేందుకు వైసీపీ ప్రజా ధనం దోసుకుందని, రాయలసీమను వైసీపీ నయవంచన చేసిందని, రాయలసీమకు ద్రోహం చేసి ఛిగ్గులేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అబండాలు వేస్తూ వైసీపీ బ్లేమ్ గేమ్ ఆడుతుందని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం, మిడ్తూరు మండలం అలగనూరు రిజర్వాయర్ కట్ట తెగిన చోట విలేకరుల సమావేశం నిర్వహించారు. జగన్ నిర్వాకం వల్ల కేవలం కోటిన్నర రూపాయల నిధులు అలగనూరు రిజర్వాయర్ కు ఇవ్వనందుకు ప్రస్తుతం రూ. 60 కోట్ల కు మరమ్మాతులకు ఖర్చు చేయాల్చి వస్తుందని బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలన నిర్లక్ష్యం కు సాక్ష్యం గా ఉన్న తెగి రిపేరుకు ఎదురు చూస్తున్న అలగనూరు రిజర్వాయర్ లో వైసీపీ సభ పెట్టింటే బాగుండేదని బైరెడ్డి అన్నారు. సీమ ఎత్తిపోతల పథకం వద్ద వైసిపి నేతల మీటింగ్ పెట్టడం పై బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపిలో ఒక్క నాయకుడికి వ్యవసాయం పై అవగాహన లేదనీ, ఉన్న వాళ్ళందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులేనని, అలగనూరు తెగిపోయి గత ఐదేళ్ళలో వైసిపి పట్టించుకోలేదనీ, క్యూసెక్కులు అంటే తెలియని వాళ్లు వైసిపిలో ఉన్నారనీ, సీమ ప్రజలను నయవంచన చేయడానికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతంలో మీటింగ్ పెట్టారని బైరెడ్డి మండిపడ్డారు. ఎవరిని మభ్యపెట్టాలని ఈ సభ పెటారని ఆయన నిలధీశారు. రాయలసీమ ఎత్తిపోతల అనుమతులు లేకుండా జగన్ మొదలు పెట్టి ఆయన పాలనలోనే గ్రీన్ ట్రిబ్యునల్ నిలిపివేస్తే ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆపారని నిందలు వేయడం వైసీపీ నాయకులకే చెందిందన్నారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదని, వైసీపీ లో క్యూసెక్కు, టీ ఎం సి లకు తేడా తెలియని వారు ఉన్నారని బైరెడ్డి ఏద్దేవ చేశారు.

# రేవంత్‌రెడ్డి చేతగాని దద్దమ్మ..

- గజ్వేల్ అభివృద్ధి ప్రదాత కేసీఆర్
- బీఆర్ఎస్ ను మళ్లీ గెలిపించుకోవాలి
- రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే చాలు బూతులు
- మాజీ మంత్రి హరీశ్ రావు
- గజ్వేల్ నియోజకవర్గం ప్రజ్ఞాపూర్‌లో ఎన్నికల ప్రచారం



**సిద్దిపేట ఫిబ్రవరి 5 వార్త వేదిక సూర్య :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజ్ఞాపూర్‌లో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు పర్యటించారు. అక్కడ పార్టీ శ్రేణులు నిర్వహించిన భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, రేవంత్‌రెడ్డి వైఫల్యాలను ఎండగట్టారు. 'గజ్వేల్‌లో ఎన్నికలు వచ్చాయి. మనకు అన్నం పెట్టిన వాళ్లకు, మనకు పని చేసిన వాళ్లకు, మనల్ని మంచిగా చూసుకున్న వాళ్లకే ఓటేయాలి. సద్దితిన్న రేవు తలవాలి' అని చెప్పారు.కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధి ప్రదాత అని హరీష్‌రావు అన్నారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్‌ను మళ్ళీ గెలిపించుకోవాలని చెప్పారు. 'కేసీఆర్ రాకముందు గజ్వేల్ ఎట్లుండే..? ఇప్పుడు ఎట్లుంది..?ఆలోచించండి. ప్రజ్ఞాపూర్–గజ్వేల్ రోడ్డు అప్పుడు ఎట్లుండే..? ఆ రోజు గజ్వేల్ దవాఖాన పందులకు నిలయంగా ఉండేది. ఈ రోజు 250 పడకల ఆసుపత్రి తెచ్చి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించింది కేసీఆర్. గజ్వేల్‌కు ఆర్డీవో ఆఫీస్, రైలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఊర చెరువు, పాండవుల చెరువు సుందరీకరణ చేసింది కేసీఆర్ కాదా..? కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 1,00,116 అందించి మేనమామలా ఆదుకున్నది కేసీఆర్. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవిస్తే కేసీఆర్ కిట్‌తో పాటు 13,000 అందించిన ఘనత కేసీఆర్‌ది' అన్నారు.'మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, బీసీ, ఎస్సీ, మైనార్టీ బిడ్డల కోసం గురుకులాలు స్థాపించి చదువుల విప్లవం తెచ్చింది కేసీఆర్. ఒకప్పుడు గజ్వేల్‌లో మూడు రోజులకోసారి నీళ్లు వచ్చే పరిస్థితి పోయి.. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీళ్లు అందించారు.

బిందెలు పట్టే కష్టం లేకుండా చేసి, మహిళల కష్టాలు తీర్చింది కేసీఆర్. రైతుబంధు ఎందుకు వేయలేదు అంటే ఎలక్షన్ అయ్యాక ఇస్తా అంటున్నాడు రేవంత్. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ 11 సార్లు రైతుబంధు ఆపలేదు. ఇంటింటికీ బియ్యం, మందులు పంపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఇప్పటికీ రెండు రైతుబంధులు ఎగ్గొట్టిండు. ఇది మూడోది. ఎగ్గొట్టిన రెండు, ఇప్పుడు రావాల్సిన ఒకటి కలిపి మూడు రైతుబంధులు వెంటనే వేయాలని డిమాండ్ చేస్తున్నాం. కావాలంటే మాకు అభ్యంతరం లేదని ఎలక్షన్ కమిషన్‌కు మేమే లేఖ ఇస్తాం. 11వ తేదీలోగా రైతుబంధు వేయకపోతే రైతులు నిన్ను చీల్చి చెండాడుతారు' అని హరీష్‌రావు హెచ్చరించారు.'త్యాగాలతో, ఆమరణ దీక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు, తెలంగాణ జాతిపిత కేసీఆర్. రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే చాలు బూతులు మాట్లాడే బూతుల పిత. ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను రేవంత్ రెడ్డి ఆగమాగం చేస్తుండు. సర్వనాశనం చేసిండు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి.. పెన్షన్ అడిగితే లాగుల తొండలు వదులుతా, హామీలు అడిగితే పేగులు మెడలో వేసుకుంటా అంటాడు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చానని చెప్పుకునే రేవంత్ రెడ్డి బుద్ధి.. కుక్క తోక వంకర అన్నట్టే ఉంది. గతంలో రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేసింది కేసీఆర్. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి సగం కాలం గడిచినా ఒక్క రూపాయి పెంచలేదు.

ఇప్పటివరకు ఒక్కో అవ్వతాతకు రూ.52,000 ప్రభుత్వం బాకీ పడింది' అని చెప్పారు. 'మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నాడు. ఎవరికైనా వచ్చిందా..? ఫ్రీ బస్సు అని మగోళ్లకు డబుల్ టికెట్ కొట్టి, ఆడవాళ్లకు తిప్పలు పెట్టారు. పువ్వు గుర్తు వాళ్ళు ఎన్నడైనా ఒక్క రూపాయి పని చేశారా..? అక్షింతలు పంచడం తప్ప ఏమైనా చేశారా..? యాదాద్రి నరసింహ స్వామి గుడి కట్టింది కేసీఆర్. గజ్వేల్ వెంకటేశ్వర స్వామి గుడి, రామాలయం, శివాలయం అద్భుతంగా కట్టించింది కేసీఆర్. పనిచేసే వాళ్లకు ఓటేద్దామా..? అక్షింతలు వేసే వాళ్లకు ఓటేద్దామా..? కేసీఆర్ ముస్లిం మైనార్టీ పిల్లల చదువు కోసం ఆలోచించి రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు. షాదీ ముబారక్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక మైనార్టీల కోసం ఒక్క రూపాయి పనిచేశారా..? ఎరువు బస్తాలు ఇచ్చే తెలివి లేదు. చేతగాని దద్దమ్మ రేవంత్ రెడ్డి' అని హరీష్‌రావు మండిపడ్డారు.

# నాలుగు వారాల్లోగా పూర్తిస్థాయి డీజీపీని నియమించాలి

## యుపీఎస్సీకి సుప్రీంకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్ ఫిబ్రవరి 5, వార్త వేదిక సూర్య :** నాలుగు వారాల్లోగా తెలంగాణకు పూర్తిస్థాయి డీజీపీ నియామకం పూర్తిచేయాలని యుపీఎస్సీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. డీజీపీ నియామకానికి యూపీఎస్సీ అత్యవసరంగా సిఫార్సులు చేయాల్సిందేనని ఆదేశించింది. అర్హత కలిగిన అధికారుల జోన్ ఆఫ్ కన్సిడరేషన్‌లో వారి పరస్పర ప్రతిభ (ఇంటర్–సే మెరిట్) ఆధారంగా ఎంపిక జరగాలని పేర్కొంది. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి యూపీఎస్సీకి అదనంగా నాలుగు వారాల గడువు ఇస్తున్నట్లు తెలిపింది. తెలంగాణ ఒక్కటే కాదని, ప్రకాష్ సింగ్ తీర్పును పట్టించుకోకుండా డీజీపీ నియామకానికి ప్రతిపాదనలు పంపని రాష్ట్రాలు మరికొన్ని ఉన్నాయని సుప్రీంకోర్టు పేర్కొంది. రెగ్యులర్ డీజీపీ స్థానంలో యాక్టింగ్ లేదా అడ్హాక్ డీజీపీలను నియమించే విధానం పెరిగిందని, దాంతో ఆలస్యం వల్ల అర్హత కలిగిన సీనియర్ అధికారులకు అన్యాయం జరుగుతోందని అభిప్రాయపడింది. డీజీపీ నియామకానికి సంబంధించి రాష్ట్రాలు సమయానికి ప్రతిపాదనలు పంపేలా వారికి లేఖ రాసేందుకు యూపీఎస్సీకి అధికారం ఇస్తున్నామని తెలిపింది.రాష్ట్రాలు స్పందించకపోతే ప్రకాష్ సింగ్ కేసు లో యూపీఎస్సీ దరఖాస్తు దాఖలు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అవసరమైతే సంబంధిత రాష్ట్రాలపై బాధ్యత, జవాబుదారీతనంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కొంత మేరకు సవరించింది.

# నల్లగొండలో మంత్రి కోమటి రెడ్డి రోడ్ షో

## భారీగా తరలివచ్చిన ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు

**నల్గొండ, ఫిబ్రవరి, వార్త వేదిక సూర్య :** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా నల్లగొండ పట్టణంలో జరిగిన రోడ్ షో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. పానగల్లు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద రోడ్ షో లో ప్రసంగించారు. మంత్రి మాట్లా డుతూ మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులనే కార్పొరేటర్ అభ్యర్థులుగా పెట్టిన. కార్పొరేషన్ ఎన్నిక పేద ప్రజలకు మంచి చేసే ఎన్నికలు. ఇప్పుడు గెలిచే కార్పొరేటర్లు మీ అభివృద్ధిలో భాగ స్వామ్యం అవుతారు. గత ప్రభుత్వం ఈ ప్రాంతంలో కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదు. పేదవాని ఆత్మగౌరవం సొంతిల్లు ఇవ్వలేదు. ఆడబిడ్డలకు కిటికీలకు అడ్డు కట్టుకునే చీరలు ఇచ్చారని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డుల,సన్నబియ్యం,ఇందిరమ్మ ఇండ్లు, చీరలు ఇస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.ఇందిరమ్మ ఇంటికి 5లక్షల చొప్పున ఇస్తున్నాం...ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేదవారికి సొంతిల్లు నిర్మిస్తా. 5సార్లు ఎమ్మెల్యేగా,ఒకసారిఎంపీగా,రెండు సార్లు మంత్రిగా మీకు సేవ చేసుకునే భాగ్యం కల్పించారు. రాష్ట్రంలోనే ముఖ్య నాయకునిగా నన్ను నిలబెట్టారని అన్నారు.
మీరు చూపెడుతున్న ప్రేమకు జీవితాంతం రుణపడి ఉంటా...మీకు ఎంత చేసినా తక్కువ. నా ఇష్ట దైవం వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతున్న...మిమ్మల్ని ఎప్పుడూ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా. 48కి 48 డివిజన్ల కాంగ్రెస్ కార్పొరేటర్లు గెలిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడిగి ఎక్కువ నిధులు తెస్తా. మీ దీవెనతో నన్ను ఇంకా బలవంతుణ్ణి చేస్తారని ఆశిస్తున్న. హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు..




# పన్నెండు మంది మావోయిస్టుల లొంగుబాటు

**ఛత్తీస్గఢ్ :**

బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్, ఎస్పీ జితేందరు యాదవ్ ఎదుట సౌత్ సబ్ జోనల్ బ్యూరోకు చెందిన 12 మంది మావోయిస్టులు లొంగుపోయారు. లొంగిపోయిన 12 మందిలో 8 మంది మహిళలు మావోలు ఉన్నారు. 12 మందిపై మొత్తం రూ.54 లక్షల రివార్డు ఉంది. ఏకే -47, ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు,03 ఆటోమేటిక్ ఆయుధాలు,జిలెటిన్ స్టిక్స్ 250,డిటోనేటర్లు 400 గన్ పౌడర్ డ్రమ్ – 1, కార్డెక్స్ వైర్ – 1 బండిల్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో డీవీసీఎం క్యాడర్ ఒకరు, ఏసీఎం సభ్యులు ఇద్దరు, పీపీసీఎం సభ్యులు ఒకరు, పార్టీ సభ్యులు నలుగురు, పీఎల్జీఏ సభ్యులు నలుగురు ఉన్నారు




# 33 వ వార్డు అభివృద్ధి బిజెపితో పార్టీతోనే సాధ్యం

## బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్

**వనపర్తి, ఫిబ్రవరి, వార్తవేదిక సూర్య :** మున్సిపాలిటీ లోని 33 వార్డు వల్లబ్ నగర్ బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్ వార్డు పర్యటన చేసి ప్రజలను బిజెపి కి ఓటు వేసి గెలిపిస్తే మీ ఇంటికి వచ్చి పని చేస్తా అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుంది అని బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్ అన్నారు. కాంగ్రెస్ కల్లిబల్లి మాటలు విని వారి మాటలకు ఓటు వేస్తే వారి ఇంటికి వెల్లి కాంగ్రెస్కు పని చేయాలి గతంలో కూడా ఒకసారి అనుభవం అయింది వారు కాంగ్రెస్ వారు గేటు దగ్గర కూడా రానివ్వరు. ప్రజల యొక్క కష్టసుఖాలను తెలుసుకొని వారికి అండగా ఉంటానని ఈ దేశంలో నరేంద్ర మోడీ చేసిన పథకాలను, భారత దేశ అభివృద్ధిని తెలియ పరచుకుంటూ ఇంటికి ప్రతి ఇంటికి గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. దేశం బాగుండాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని రాబోయే కాలం భారతదేశం మొత్తం బిజెపి కమలం విశ్వసిస్తుందని కాంగ్రెస్ చేసిన మోసపూరిత కుట్రలను తిప్పి కొట్టాలని డబ్బు బలంతో ముందరికి కొస్తున్న అధికార దహనంతోనా ఆరు గారెంటీ అమ్ములు అవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి ఓట్లు వేసుకోవడానికి వస్తుంది కాబట్టి ప్రజలకు తెలియజేసి వారికి నమ్మొద్దని వారి మాటలు నమ్మొద్దని రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు ఒక్కమాట ఒక్కటి కూడా నిజం లేదు కాబట్టి బీజెపి వారికి అవకాశం ఇవ్వకండి బిజెపి బలపరిచిన అభ్యర్థులను కమలం పువ్వుకు ఓటేసి గెలిపించండి అని కోరడం జరిగింది. ప్రజలు కూడా ప్రతి ఒక్కరు ఆదరణతో బిజెపి తప్పకుండా ఓటు వేస్తామని మాట ఇవ్వడం జరుగుతుంది. బిజెపికి ఓటు వేస్తే ప్రశాంతంగా ఉంటామని ప్రజలే తెలియజేస్తున్నారు.



# రూ. 30 కోట్ల విలువైన కాలనీ స్థలాల విముక్తి!

## హైడ్రా చర్యలను సమర్థించిన హైకోర్టు.. ఫలించిన నెక్నంపూర్ శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసుల పోరాటం



మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 5 ( వార్త వేదిక సూర్య ) : నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర రెసిడెన్షియల్ కాలనీలో బహిరంగ స్థలాల పరిరక్షణ కోసం కాలనీ సంక్షేమ సంఘం గత ఏడేళ్లుగా చేస్తున్న పోరాటం కీలక మలుపు తిరిగింది. సుమారు 30 కోట్ల రూపాయల విలువైన 1250 గజాల పార్కు స్థలం, 800 గజాల కమిటీ హాల్ స్థలం, మరియు 600 గజాల సెప్టిక్ ట్యాంక్ స్థలాలను ఆక్రమించి చేస్తున్న అక్రమ కట్టడాలపై 'హైడ్రా' గతంలో తీసుకున్న చర్యలు సరైనవేనని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అక్రమ కట్టడాలను కాపాడుకునేందుకు ఆక్రమణదారులు కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినప్పటికీ, వాస్తవాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తులు రిట్ పిటిషన్ నంబర్ 29073 ప్రకారం హైడ్రా చర్యలను సమర్థించారు. వివాదాస్పద స్థలంలో యథాతథ స్థితిని కొనసాగిం చాలని గురువారం కీలక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ ఉపేందర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ఆక్రమణదారులు ప్రజలను మోసం చేసేందుకు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారని ఆరోపించారు. "అసంపూర్తిగా ఉన్న కట్టడాలకు పైపైన మెరుగులు దిద్ది, రంగులు వేసి విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం కొన్ని బోగస్ వెల్ఫేర్ అసోసియేషన్లను, మధ్యవర్తు లను రంగంలోకి దించారు. ప్రజలు వీరి మాటలు నమ్మి అక్రమ కట్టడాలను కొనుగోలు చేసి మోసపోవద్దు" అని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో గ్రామ పంచాయతీ ఉన్న సమయంలో నిబంధనల ప్రకారం ఉన్న లేఅవుట్ స్థలాలు, మున్సిపాలిటీ ఏర్పడ్డాక కొందరు ప్రజాప్రతినిధులు, అధికారుల అండతో కబ్జాలకు గురవ్వడం శోచనీయమని కాలనీ సభ్యులు వాపోయారు. "కంచె చేను మేసినట్లు" అధికారులే ఆక్రమణదారులకు సహకరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బహిరంగ స్థలాలను పూర్తిస్థాయిలో తమ స్వాధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# స్వప్న హత్య కేసులో పోలీసుల మౌనం

## ఉప్పరపల్లి జాతీయ రహదారిపై న్యాయవాదుల నిరసన



మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 05 ( వార్త వేదిక సూర్య ) : చట్టాన్ని కాపాడాల్సిన చేతులే నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారాయా? ఒక మహిళా న్యాయవాదిని ఆమె సొంత అన్నే కిరాతకంగా చంపినా పోలీసులకు చీమకుట్టినట్లు కూడా లేదా? అంటే అవుననే సమాధానం వస్తోంది ఉప్పరపల్లి కోర్టు న్యాయవాదుల నుంచి. తమ తోటి న్యాయవాది స్వప్న హత్య జరిగి మూడు వారాలు గడుస్తున్నా, నిందితుడిని పట్టుకోవడంలో పోలీసులు కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ నేడు రాజేంద్రనగర్ ఉప్పరపల్లి నేషనల్ హైవేపై న్యాయవాదులు సమర శంఖం పూరించారు.గురువారం ఉదయం రాజేంద్రనగర్ మెట్రోపాలిటన్ కోర్టు న్యాయవాదులంతా ఏకతాటిపైకి వచ్చి జాతీయ రహదారిని దిగ్బంధించారు. గంటల తరబడి రహదారిపైనే బైఠాయించడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. "పోలీస్ డౌన్ డౌన్.. వి వాంట్ జస్టిస్" అంటూ వారు



చేసిన నినాదాలు హైవేను హోరెత్తించాయి. ధర్నాలో పాల్గొన్న న్యాయవాదులు పోలీసుల తీరుపై నిప్పులు చెరిగారు. "హంతకుడు ఎవరో తెలుసు.. ఆధారాలు ఉన్నాయి.. ఫిర్యాదు కూడా ఇచ్చాం.. అయినా మూడు వారాలుగా పోలీసులు ఏం చేస్తున్నారు?" అని వారు నిలదీశారు. కేసును కేవలం రికార్డులకే పరిమితం చేసి, దర్యాప్తును గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక స్వప్న సమస్య మాత్రమే కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదుల గౌరవానికి సంబంధించిన అంశమని వారు స్పష్టం చేశారు. న్యాయవాదికే రక్షణ లేని చోట, సామాన్యుడికి న్యాయం ఎలా దొరుకుతుంది? ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. లేదంటే ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదు.. తెలంగాణ వ్యాప్తంగా కోర్టులను స్తంభింపజేస్తాం. అన్నారు.తక్షణమే నిందితుడిని అరెస్ట్ చేసి జైలుకు పంపాలని, లేనిపక్షంలో తమ నిరసనను ఉగ్రరూపం దాల్చుతా మని న్యాయవాదులు హెచ్చరించారు.

# రికవరీ ఏజెంట్ల 'దౌర్జన్యం' చెల్లదు

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు



**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 5 ( వార్త వేదిక సూర్య ) :** అప్పు తీసుకున్న వారిని వసూలు ఏజెంట్లు వేధించడంపై సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన తీర్పునిచ్చింది. వాయిదాలు ఆలస్యమయ్యాయనే సాకుతో రికవరీ ఏజెంట్లు సామాన్యులను మానసికంగా వేధించడం, బెదిరించడం చట్టవిరుద్ధమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇలాంటి చర్యలు పౌరుల మౌలిక హక్కులను ఉల్లంఘిం చడమేనని కోర్టు పేర్కొంది. అప్పు వసూలు ప్రక్రియ చట్టబద్ధంగా జరగాలే తప్ప, భయపెట్టే విధంగా ఉండకూడదని కోర్టు హెచ్చరించింది. వేకువజామున లేదా పొద్దుపోయిన తర్వాత ఫోన్లు చేయడం, వినియోగదారుల అనుమతి లేకుండా వారి ఇళ్లకు వెళ్లడం నిషిద్ధమని పేర్కొంది. అలాగే బంధువులకు, స్నేహితులకు ఫోన్ చేసి పరువు తీయడం చట్టప్రకారం నేరమని తేల్చి చెప్పింది. గూండాల్లా ప్రవర్తించే ఏజెంట్లు ఉన్న బ్యాంకుల లైసెన్సులను రద్దు చేసే అధికారం భారతీయ రిజర్వ్ బ్యాంకుకు ఉందని కోర్టు గుర్తు చేసింది. అప్పు తీసుకోవడం అనేది ఒక ఒప్పందం మాత్రమే, అది నేరం కాదు" అని కోర్టు వ్యాఖ్యానిం చింది. వేధింపులు ఎదురైతే భయపడాల్సిన అవసరం లేదని, అక్రమ వసూలుదారుల మాటలను రికార్డు చేసి పోలీసులకు లేదా ఆర్‌బీఐ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయవచ్చని సూచించింది. బాధితులకు తగిన పరిహారం చెల్లించాలని బ్యాంకులను ఆదేశిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే భారీ జరిమానాలు తప్పవని సుప్రీంకోర్టు హెచ్చరించింది.

# చేవెళ్ల మున్సిపాలిటీలో బీజేపీ ప్రచార హోరు

## మోదీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ నాయకుల పిలుపు

మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 05 ( వార్త వేదిక సూర్య ) : చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజేంద్రనగర్ బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సంద ర్భంగా వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థులు, సీనియర్ నాయకులతో కలిసి ఎలక్షన్ మేనేజ్‌మెంట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నా యకులు మాట్లాడుతూ బూత్ స్థాయిలో ఎన్నికలను ఎలా గెలవాలనే అంశంపై విస్తృతంగా చర్చించారు. ప్రధాని నరేంద్ర మోదీ జీ అమలు చేసిన పథకాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. బీజేపీపై ప్రజల్లో మంచి అభిప్రాయం ఉందని, దానిని మరింత బలపర్చేలా ప్రతి పన్నా ప్రముఖుడు చురుకుగా పనిచేసి ప్రతి ఓటర్‌ను కలవాలని నాయకులు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ మున్సిపల్ ఇంచార్జ్ రేఖా శర్మ జీ, కర్ణాటక నుంచి వచ్చిన మాజీ ఎమ్మె ల్యే బాబువాలి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం, చేవెళ్ల జిల్లా ఇంచార్జ్ మల్లేష్ యాదవ్, స్టేట్ ఓబీసీ మోర్చా నాయకులు సత్యనారాయణ ముదిరాజ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు సబ దా విజయకుమార్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చేదం వెంకటరమణ గుప్తా, అసెంబ్లీ ఓబీసీ సెల్ కన్వీనర్ బొమ్మరాజు నరసింహ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

## ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

## సిరిసిల్లలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 5 వార్త వేదిక సూర్య :** రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళికి అనుగుణంగా అధికారులు సిబ్బంది విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా.. నిజాయితీగా ఎంతో జాగ్రత్తతో నిర్వర్తించాలని ఆదేశించారు. నియమ, నిబంధనల స్పష్టమైన అవగాహన ఉండాలని, ఎస్ ఈ సీ హ్యాండ్ బుక్ వెంట ఉండాలని సూచించారు. ఎస్ ఈసీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని వివరించారు. సిరిసిల్లలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రితో వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల రోజున అన్ని ఏర్పాట్లను సరి చూసుకోవాలని సూచించారు. ఓటర్లు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకువెళ్ళి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని వెల్లడించారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు.

బ్యాలెట్ పేపర్ అకౌంట్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకొని తీసుకువెళ్లాలని ఆదేశించారు. గుర్తింపు కార్డు ఉన్న పోలింగ్ ఏజెంట్స్, ఎన్నికల అధికారులు మినహా ఎవరికీ అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత సామగ్రి అంతా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సినారె కళా మందిర్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి తరలించి అప్పగించాలని వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల7. 8 తేదీల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు, సిబ్బందికి కనీస వసతులు, భోజనం ఇతర సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు



# స్వప్న కుటుంబానికి కవిత పరామర్శ



**మొయినాబాద్, ఫిబ్రవరి 5 వార్త వేదిక సూర్య :** హత్యకు గురైన న్యాయవాది స్వప్న కుటుంబ సభ్యులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం పరామర్శించారు. స్వప్న కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కవిత మాట్లాడుతూ మొయినాబాద్ లోని కేతిరెడ్డి పల్లి గ్రామంలో లాయర్ స్వప్న ఉదంతం బాధ కలిగించింది. లాయర్ అయిన స్వప్న త్వరలోనే పెళ్లి చేసుకుందామని అనుకున్నారు. కానీ ఈ లోపే కుటుంబ సభ్యుల చేతిలోనే హత్యకు గురికావటం జీర్ణించుకోలేని విషయం. అయితే స్వప్న ఎన్నిసార్లు కంప్లైంట్ చేసినసరే పోలీసులు పట్టించుకోలేదని అన్నారు. కంప్లైంట్ ఇచ్చినప్పుడే పోలీసులు పట్టించుకుని ఉంటే ఇంత దారుణం జరిగేది కాదని అంతా చెబుతున్నారు. అన్నిసార్లు కంప్లైంట్ చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు వివరించాలి. హైదరాబాద్ కు కూత వేటు దూరంలోనే ఇలాంటి సంఘటన జరిగింది. అంటే పోలీసులంటే భయం లేని పరిస్థితి ఉంది. హైదరాబాద్ లో కూడా మహిళలపై నేరాలు తీవ్రంగా పెరిగిపోయాయి. గన్ తో బెదిరించి డబ్బులు తీసుకెళ్లే పరిస్థితి వచ్చింది. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెట్టాలి. పోలీసులకు సీరియస్ గా ఆర్డర్స్ ఇవ్వాలి హత్యకు గురైన స్వప్న లాయర్ గా ఉన్నారు.

లాయర్ల రక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అనే బిల్లుకు గతంలో సవరణలు చేశారు. కానీ రెండేళ్లుగా ఆ బిల్లును పెండింగ్ లో పెట్టారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఆ బిల్లును పాస్ చేయాలని డిమాండ్ చేస్తు న్నా. ఈ సంఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి మూడు నెలలలోపు నిందితులకు శిక్ష పడే ప్రయత్నం చేయాలి. నలుగురు నిందితుల్లో ఒకరిపై గతంలోనే హత్యాయత్నం కేసు ఉంది. నిందితులకు త్వరితగతిన శిక్షపడకుంటే నేరస్థులకు భయం ఉండదు.

స్వప్న కుటుంబ సభ్యుల్లో ఇద్దరు పెద్దవాళ్లు ఉన్నారు. వారి కుటుంబానికి మేము అండగా ఉంటాం. హైదరాబాద్ లో గతే డాది జరిగిన అగ్నిప్రమాదాల్లో 22 మంది చనిపోయారు. కానీ ముఖ్యమంత్రి ఒక్క కుటుంబాన్ని పరామర్శించలేదు. మున్సిపల్, హోం,వి ద్య శాఖ ఇలా చాలా శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉండటంతో ఆయన ఏమీ చూసుకోవటం లేదు. అందుకే హైదరాబాద్ లో నేరాలు తీవ్రంగా పెరిగాయి. గురుకులాల్లో విద్యార్థుల కు రక్షణ లేకుండా పోయింది. విద్యా ర్థులు పాము కాట్లకు బలవుతున్నారు. ముఖ్య మంత్రి తన శాఖలపై దృష్టి పెట్టి నేరాల అదుపునకు కృషి చేయాలని అన్నారు.

# కేజిబివి విద్యార్థినిలకు ఉచిత అద్దాలు పంపిణీ

ఆత్మకూరు, వార్త వేదిక సూర్య : ఆత్మకూరు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యతో పాటు ఆరోగ్యాన్ని కూడా ప్రాధాన్యత కల్పిస్తుందని ఆత్మకూరు కంటి వైద్యులు షేక్షావలి అన్నారు. గురువారము ఆత్మకూరు పట్టణంలోని కేజీబీవీ స్కూల్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత అద్దాలు 30 మంది విద్యార్థినీలకు పంపిణీ చేయడం జరిగినది ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో విద్యార్థులు స్మార్ట్ ఫోనుకు బానిసలు అయ్యి స్మార్ట్ ఫోన్ నిరంతరంగా చేస్తున్నారని వాటికి దూరంగా ఉండాలన్నారు.

రోజువారి ఆహారంలో పోషక విలువలు మెండుగా ఉన్న పాలు గుడ్డు కూరగాయలు ఆకుకూరలు రోజు తీసుకోవాలని సూచించారు కళ్ళను జాగ్రత్తగాపరిశుభ్రంగాఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపల్ వి శ్యామల ఇతరఉపాధ్యాయురాలు మరియువిద్యార్థినీలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తా

## ఎమ్మెల్యే సామేల్



**మోత్కూరు ఫిబ్రవరి 05 (వార్తా వేదిక సూర్య)** బృందావన్ కాల్వలో మురుగు చెత్తాచెదారం లేకుండా 6 నెలలలో ఇక్కడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ప్రజలకు భరోసా కల్పించారు. గురువారం నాడు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 1,9 వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు బృందావన్ కాల్వ చెత్తాచెదారం, మురుగునీరు పేరుక పోయి,తాము రెండు దశాబ్దాలుగా దోమలు, ఈగలతో త్రీవ ఇబ్బందులు పడుతున్నామని, తద్వారా అనారోగ్యాలతో గురవుతున్నామని ఎమ్మెల్యే సామేల్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అక్కడి ప్రజలతో కలిసి నడిచి బృందావన్ కాల్వను పరిశీలించారు. అనంతరం ఈ కాల్వను శుభ్రం చేయుటకు, ప్రహరి గోడ నిర్మించుటకు ఎస్టిమేషన్ (ఖర్చుల ఎంత) 2 రోజులల్లో తనకు చెప్పాలని ఎమ్మెల్యే సామేల్ సూర్యాపేట ఎస్.ఈ కు తన చరవాణితో మాట్లాడి ఆదేశించారు. ఈ కాల్వను శుభ్రప రచుటకు ఎస్టిమేషన్ (నిధులు) భారీ నీటుపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేయిస్తానని, నిధులు తక్కువైతే అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కొట్లాడి ఈ కాల్వను శుభ్ర పరిచే విధంగా అన్ని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1,9 వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు పల్లెర్ల వెంకన్న గుప్తా, బీసు శ్రీకాంత్, స్థానికులు బోయిని యాకయ్య, పిట్టల బాలయ్య, కోమటి మత్స్య గిరి, కందుల విక్రాంత్, పర్రెపాటి యుగంధర్ చిర్ర బోయిన కొమురయ్య, జంగ నర్సయ్య, బోయిని ఉప్పలయ్య, జీనుకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలి

## ఎమ్మెల్యే సామేల్



**మోత్కూరు ఫిబ్రవరి 05 (వార్తా వేదిక సూర్య):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులనే ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ పిలుపునిచ్చారు. గురువారం నాడు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోత్కూరు పట్టణంలోని ధర్మపురం, ఇందిరానగర్ సాయి నగర్ కాలనీ, అన్నెపువాడ, గాంధీనగర్, సుందరయ్య కాలనీ, శ్రీకాంత్ చారి చౌరస్తా,గడి బజార్ కొండగడప ,జామచెట్ల బావి కొండాపురం పరిధిలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కాలనీ, నెలకొన్న ప్రధాన సమస్యలలో సిసి రోడ్లు , డ్రైనేజీలతో పాటు అన్నింటిని పరిష్కరిస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లలో రాష్ట్రంలో అన్ని పల్లెలలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు , మహిళలకు ఉచిత బస్సు, గృహ జ్యోతి,రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు. అన్నెపువాడ లో రోడ్డు ఇరుకుగా ఉందని స్థానిక ప్రజలు తెలియపర్చడంతో ఈ రోడ్డును వెడల్పు చేస్తానని భరోసా ఇచ్చారు. జామచెట్లబావి కొండాపురం అనేక ఏళ్లుగా మరమ్మత్తులు లేక ప్రజలు తీవ ఇబ్బందులు ఎదుర్కొన్నారని,ఈ రోడ్డును ఇటీవల తాను బీటీ రోడ్డుగా మార్చడంతోపాటు శంకుస్థాపన చేశానని, ప్రస్తుతం రోడ్డు పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

మోత్కూరు రోడ్డు గతంలో అధ్వానంగా ఉండేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 25 కోట్ల రూపాయలతో అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు సి.సి బి.టి. రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. రైతుబంధు రాలేదని ఎవరు అధైర్యపడవద్దని, ఎన్నికలు అయిపోగానే రైతుబంధు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని సామేల్ పేర్కొన్నారు.అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ల అభ్యర్థులకు ఓట్లు వేస్తేనే అభివృద్ధి చెందుతుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలన్నారు.

# నూతన గౌడ సర్పంచులకు సన్మానం

**మోత్కూరు, ఫిబ్రవరి 05 (వార్తా వేదిక సూర్య) :** తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ యువ సేన సంయుక్తంగా ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచులను గురువారం హైదరాబాద్ లో సన్మానించారు. మోత్కూరు మండలంలోని అనాజీపురం, దత్తప్పగూడెం, పాలడుగు గ్రామాల గౌడ సర్పంచులకు బీసు వెంకటయ్య గౌడ్, , గుండు యాదగిరి గౌడ్,, అంతటి భగవంత్ గౌడ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న యువ సేన రాష్ట్ర అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్,పీసీసీ ఉపాధ్యక్షులు బోయ రేఖ గౌడ్,సుప్రజ హాస్పెటల్ ఎం డి డాక్టర్ శిగా విజయ్ గౌడ్ లు నూతన సర్పంచ్ లను సన్మానించారు.



# కౌన్సిలర్ అభ్యర్థి రేసులో సీనియర్ సిటిజన్లు

మోత్కూరు, ఫిబ్రవరి 05 (వార్త వేదిక సూర్య ) మోత్కూరు మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థులుగా సీనియర్ సిటిజెన్లు బరిలో ఉన్నారు. 1వ, వార్డులో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మోత్కూరు బ్రహ్మచారి (68) 2వ, వార్డులో బారాస అభ్యర్థిగా మర్రి మరియమ్మ ( 74) 4వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా దొంతర బోయిన భారతమ్మ (78) పోటీ చేస్తున్నారు. ఏడుపదుల వయసులో ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో బర్లు దిగినట్లు అభ్యర్థులు తెలిపారు. పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయా వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.





### పెద్ద పులి సంచరించడంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో

# ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం



**మోత్కూరు (గుండాల) ఫిబ్రవరి 05 (వార్తా వేదిక సూర్య ) :** గుండాల మండలంలోని అనంతరం వెల్మజాల సుద్దాల గ్రామాలలో పెద్దపులి సంచరిస్తుందని వార్తలు వస్తున్నాయని, ఆ పులి జాడ పై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఫారెస్ట్ అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని మండల కాంగ్రెస్ నాయకులు కందుకూరి సోమన్న ఆరోపించారు. గురువారం నాడు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయంపై ఆధారపడి రైతులు జీవిస్తున్నారని , వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్లాలంటే భయపడి పోవాల్సి పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పులి జాడ పై అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం వల్ల రైతులు ప్రజలు ఆందోళన లో ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పులిజాడపై కనుగొని ప్రజలకు రక్షణ గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సోమన్న కోరారు.

# ప్రజాసేవకే అంకితమౌతా

### 7వ , వారు అభ్యర్థి గనగాని శైలజనర్సయ్య

**మోత్కూరు: ఫిబ్రవరి 05 (వార్త వేదిక సూర్య ) :** మోత్కూరు మున్సిపాలిటీ ప్రజల ఆశీర్వాదంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా ఎన్నికై ఉప సర్పంచ్, మున్సిపల్ కోఆప్షన్ పనిచేసిన నర్సయ్య ఈ మున్సిపల్ ఎన్నికల్లో తన సతీమణి శైలజను 7వ, వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ధింపారం ప్రజా సమస్యల పరిష్కారం తెలిసిన తమకు ఈ ఒక్కసారి అవకాశం ఇచ్చి కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజాసేవకే అంకితమౌతానని 7వ,వార్డు అభ్యర్థి, ఘనగాని శైలజ, నర్సయ్య గౌడ్ ఓటర్లను వేడుకుంటున్నారు. 7వ, వార్డులో తాను గెలిస్తే ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో ఈ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని ఓటరు మహాశయులకు శైలజ, నర్సయ్య లు అభ్యర్థిస్తున్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

- బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో పేదలకు చేసిందేమిటి?
- ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.. ఒక్క ఇల్లు కట్టించలేదు..
- ధర్మపురి ఎన్నికల ప్రచారంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**ధర్మపురి, ఫిబ్రవరి 5 :** బీఆర్ఎస్ నేతలు మాటల మరాఠీలు అని, అధికారం ఉన్న పదేళ్ల కాలంలో పేదలను పట్టించుకోని వారు ఇప్పుడు ఓట్ల కోసం వస్తే నమ్మొద్దని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ధ్వజమెత్తారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని 4 కోమిరెల్లి పవన్ కుమార్,12 చుక్క. సంధ్య భీంరాజ్ లకు మద్దత్తు తెలుపుతూ వార్డుల్లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి గళమెత్తారు. బిఆర్ ఎస్ హయాంలో వైఫల్యాలను ఎండగడుతూనే, కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటి చెప్పారు.ధర్మపురి క్షేత్రంలో పూజారుల గోడును గానీ,పల్లకి మోసే బోయల కష్టాలను గానీ గత ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలే దు. కేవలం విలాసవంతమైన జీవితాలకే పరిమితమ య్యారు అని మంత్రి విమర్శిం చారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పూజారులు, బోయలు, స్వీపర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిం చానని ఆయన గుర్తు చేశారు. గతంలో స్వామివారి కళ్యాణం కొద్దిమందికే పరిమిత మయ్యేదని, ఇప్పుడు లక్షలాది మంది వీక్షించే లా గోదావరి తీరాన వైభవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నరు.ధర్మపురి ఆలయ అభివృ ద్ధికి గతంలో కీర్తిశేషులు జువ్వాడి రత్నాకర్ రావు చేసిన కృషి తప్ప,పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగింది శూన్య మని మంత్రి ఎద్దేవా చేశారు.అర్హులైన పేదలకు ఒక్క రేషన్ కార్డు కానీ, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కానీ ఇచ్చిన పాపాన పోలేదని మండిపడ్డారు.ప్రస్తుతం ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందజేస్తున్నా మని స్పష్టం చేశారు.ప్రచారంలో భాగంగా 4,12 వార్డుల ప్రజలకు మంత్రి పలు హామీలు ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు.అబద్ధాన్ని పది సార్లు చెప్పి నిజమని నమ్మించే నైజం బిఆర్ ఎస్ నేతలది.వారి మాయ మాటలకు మోసపోవద్దు. ఏ కష్టం వచ్చినా నేరుగా నన్ను సంప్రదిం చండి అని ఓటర్లకు పిలుపు నిచ్చారు. ధర్మపురి సంపూర్ణ అభివృద్ధి చెందాలంటే మున్సిపల్ ఎన్నికల్లో 15 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించాలని కోరారు.



# ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**చండూరు, ఫిబ్రవరి 05 :** చండూరు, పురపాలక సంస్థలకు నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం చండూరు మండలంలోని ఎంపిడీఓ కార్యాలయంలో నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి చండూరు ఆర్డీఓ శ్రీదేవి హాజరై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధులు అత్యంత బాధ్యతాయుతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తత, పారదర్శకత ఎంతో ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో చండూరు పురపాలక కమిషనర్ మల్లేశం, టీఓటీలు, జోనల్ అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, ఫిబ్రవరి 5 :** పదవ తరగతి వార్షిక ఫలితాల్లో సూర్యాపేట జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ సంక్షేమ అధికారులతో 10వ తరగతి పరీక్షలు–ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని, అవసరమైతే గ్రూప్ స్టడీ, రివిజన్, మోటివేషన్ క్లాసులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో 100 శాతం ఫలితాలు, కనీసం 70 శాతం మార్కులు సాధించేలా కృషి చేయాలన్నారు. ఫలితాల్లో వెనుకబడిన పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ అధికారులు దయానంద్ రాణి, శంకర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ నితికా పంత్



**బెజ్జూర్, జనవరి 5 :** జిల్లా ఎస్పీ నితికా పంత్ గురువారం బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ హాజరు రిజిస్టర్, స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు. ఎస్‌హెచ్‌ఓ సార్తజ్ పాషాకు , స్టేషన్ సిబ్బందికి, ఎస్పీ పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో చట్టవ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడితో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, శాంతి భద్రతల విషయంలో రాత్రిపూట పర్యవేక్షణ, ప్యాట్రోలింగ్‌ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు. ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# నిందితుడికి 10 ఏళ్ల కారాగార శిక్ష..

**ఆసిఫాబాద్, జనవరి 5 :** ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికంగా వేధించిన కేసులో నిందితుడికి కోర్టు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధించిందని జిల్లా ఎస్పీ నితికా పంత్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసిఫాబాద్ జిల్లా, సెషన్స్ న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్ ఈ కేసులో విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించినట్లు ఎస్పీ తెలిపారు. ఆసిఫాబాద్‌కు చెందిన బాధితురాలిని పెళ్లి చేసుకుంటానని చెప్పి, 2021 జనవరి లో వివాహం చేసుకుందామని నమ్మబలికి, 2020 డిసెంబర్ లో పలుమార్లు లైంగిక దాడి చేసాడు. అనంతరం అతడు వేరే అమ్మాయి ని పెళ్లి చేసుకున్నాడు. ఈ ఆరోపణలపై బొమ్మన ప్రశాంత్ పై కేసు నమోదైందని తెలిపారు. ఈ కేసులో ప్రశాంత్‌ను దోషిగా నిర్ధారించి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధించిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తును ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. అశోక్ సమర్థవంతంగా నిర్వహించారని, న్యాయస్థానంలో ప్రభుత్వ అభియోగం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగన్మోహన్ రావు వాదనలు వినిపించారని ఎస్పీ పేర్కొన్నారు. కేసు విచారణలో ప్రస్తుత ఏఎస్పీ చిత్తరంజన్, ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వర ప్రసాద్, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామ్‌సింగ్‌ల పర్యవేక్షణ జరిగిందన్నారు. పెళ్లి పేరుతో మోసం చేసి మహిళలను లైంగికంగా వేధించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు.



# మొగుళ్ళ స్వాతిని గెలిపించండి

### సిపిఐ, కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**మోత్కూరు, ఫిబ్రవరి 05 (వార్త వేదిక సూర్య ) :** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని 5వార్డు బుజిలాపురం గ్రామంలో కాంగ్రెస్ బలపర్చిన సిపిఐ అభ్యర్థి మొగుళ్ళ స్వాతి, శేఖర్‌రెడ్డి లను గెలిపించాలని సిపిఐ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులలో 11 కాంగ్రెస్ 1 సిపిఐ పోటీ చేస్తుందని, అన్ని వార్డులలో కాంగ్రెస్ సిపిఐ అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ ,5 వార్డు అభ్యర్థి మొగుళ్ల స్వాతి, శేఖర్ రెడ్డి గ్రామ కార్యదర్శి చేతరాశి సత్తయ్య, సిపిఐ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సేవకుడికి వస్తున్నా.. ఆశీర్వదించండి

### 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కోక రేణుక బిక్షం

**మోత్కూరు, ఫిబ్రవరి 05 (వార్తా వేదిక సూర్య) :** గత 6 ఏళ్ల నుంచి సామాజిక సేవలో ముందున్నా నేటి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాసేవకు అంకితమౌవుతా ఒక్కసారి అవకాశం ఇస్తే 5 వార్డు అభివృద్ధి పరుస్తానని బారాస అభ్యర్థి కోక రేణుక, బిక్షం ఓటర్ మహాశయులను వేడుకుంటున్నారు. కె.బి.ఆర్. ఫౌండేషన్ పేరుతో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు అండగా నిలిచామని పేర్కొంటున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తమకు ఒక్కసారి ప్రజ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజాసేవకే అంకితంమౌవుతానని అంటున్నారు. 5వార్డు బుజిలాపురం గ్రామ పరిధిలో ఉన్నందున ఈ గ్రామంలో సీసీ రోడ్డు డ్రైనేజీ మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు భరోసా ఇస్తున్నారు. ఈ గ్రామానికి సుమారు 25 ఏళ్ల క్రితం గ్రామ లోపలికి ఆర్టీసీ బస్సులు వచ్చేదని నేడు ఆ బస్సులు ప్రధాన రోడ్డు కుంట వెళ్తున్నాయని, తమను గెలిపించిన మరుక్షణమే గ్రామంలోకి బస్సులు వచ్చేలా ప్రయత్నిస్తానని ఓటర్లకు అభ్యర్థిస్తున్నారు..బుధవారం నాడు ఇంటింటికి ప్రచారం నిర్వహించి ,తమను ఆశీర్వదించాలని వేడుకున్నారు.



# 28 వ వార్డులో బీఆర్ఎస్ తరపున డాక్టర్ రేఖల శ్రీనివాస్ ప్రచారం

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ) ఫిబ్రవరి 5 వార్తా వేదిక సూర్య :** 28వ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గుమ్మల సరిత మల్లేశం గారి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డ్ ఇన్చార్జ్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, చిందం మల్లిఖార్జున్, మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘు, వార్డు అధ్యక్షుడు నర్సిరెడ్డి, హీరేకర్ అమర్నాథ్, తదితర నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అనాజీపురం చౌరస్తాలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

**మోత్కూరు , జనవరి 06 ( వార్తవేదిక సూర్య ):** మోత్కూరు మండలం అనాజీపురం ప్రధాన రహదారిపై వలిగొండ తొర్రూర్ ప్రధాన రహదారి నైన అనాజీపురం సమీపంలో తరచూగా జరుగుతున్నాయి. ఈ చౌరస్తాలో తరచు ప్రమాదాలు జరుగుతుండడం స్థానిక ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది. ఈ ప్రాంతంలో ప్రమాద సూచికలు లేకపోవడం, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడం, వాహనదారులకు ముందస్తు హెచ్చరికలేమీ లేకపోవడం వంటి లోపాలను ప్రజలు పలుమార్లు అధికారులకు స్థానికులు చెప్పినప్పటికీ చర్యలు లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఇటీవల ఇన్నోవా, షిఫ్ట్ కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఓ మహిళ గాయపడ్డారు . అనాజీపురం చౌరస్తా వద్ద నుండి మోత్కూరు, పొడిచేడు ఇరువైపులా వెళ్లే రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన రహదారిపై గురువారం నాడు సంబంధిత అధికారులు జీబ్రా లైన్స్ వేసి వాహనదారులకు ముందస్తు జాగ్రత్త తెలియజేసే విధంగా చర్యలు చేపట్టారు. స్పీడ్ బ్రేకర్లు, జీబ్రా లైన్స్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని గ్రామస్థులు తెలిపారు.



వార్త వేదిక సూర్య || హైదరాబాద్ శుక్రవారం, ఫిబ్రవరి 06, 2026 ||




# మున్సిపాలిటీలపై గులాబీ జెండా పక్కా ఎగురవేస్తాం

- మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి
- మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సబితాఇంద్రారెడ్డి

**మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 05 (వార్తా వేదిక సూర్య ) :** మున్సిపాలిటీలపై గులాబీ జెండా పక్కా ఎగరవేస్తామని మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీపై పక్కగా బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామన్ని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఎ ఒక హామీ అమలు చేయలేదన్నారు. జరగనున్న ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఖచ్చితంగా బుద్ధి చెప్తారని,అన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యంమని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంత కలిసికట్టుగా సమన్వయంతో కష్టపడితే భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని సబిత ఇంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలపై తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరవేస్తామన్ని సబిత ఇంద్రారెడ్డి తెలిపారు.



## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**విధులకు గైర హాజరైన ముగ్గురు వైద్యులకు షోకాజ్ నోటీసులు జారీ**

**వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్**



**రామన్నపేట ఫిబ్రవరి 5:** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఓపి విభాగమును, వార్డులలో తిరిగి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హాజరు రిజిస్టర్ లను పరిశీలించి అనుమతులు లేకుండా గైర్హాజరైన ముగ్గురు డాక్టర్లకు షోకాజ్ నోటీసులు జారి చేస్తున్నట్లు తెలిపారు. వైద్యులతో సమావేశమై ఆస్పత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. రోగులకు అందిస్తున్న మందుల పై ఆరాతీశారు మందుల నిల్వలను పరిశీలించారు. అత్యవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని అన్నారు. స్థానిక నాయకులు ఆయనను కలిసి ఆసుపత్రి భవనం శిథిల దశకు చేరుకుందని నూతన భవనం ను ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి స్థాయిని వంద పడకలకు పెంచాలని ఆయనను కోరారు. వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణం, పరిశీలనలో ఉందని ఆయన వారికి తెలిపారు. ఆయన వెంట డిసిహెచ్ఎస్ చిన్నా నాయక్, వైద్యులు స్వాతి బాయి, నవీన్ సింగ్, మాధవచారి, దేవేందర్, సుమంగళి, హెడ్ నర్సులు సువర్ణ, సోలి , జ్యోతి, నర్సింగ్ పారామెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నిధితులను కఠినంగా శిక్షించాలి

*ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత*



**మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 05 (వార్త వేదిక సూర్య ):** కేతిరెడ్డిపల్లి గ్రామంలోని న్యాయవాది స్వప్న ఉదాంతం రాష్ట్ర ప్రజలకు మొత్తం బాధ కలిగిందని, అడ్డ బిడ్డ న్యాయవాదిగా చదివి ప్రాక్టీస్ చేసి రేపో మరో పెళ్లి చేసుకొన్నే అడ్డ బిడ్డను ఆస్తి తగదలతో సొంత కుటుంబ సభ్యులే హత్య చేయడం దారుణమని అన్నారు.స్వప్న హత్యను ఎవరుకూడా జీర్ణించుకోవడంలేదని తెలిపారు. పోలీసులకు పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు.పోలీసులు చర్యలు తీసుకొని ఉంటే ఈ దారుణం జరిగేది కాదేమోనాన్ని తెలిపారు. ప్రభుత్వాని కోరుతున్న.. హైదరాబాద్ కుతవేటు దూరంలో ఉన్న కేతిరెడ్డిపల్లి గ్రామంలో ఇంత దారుణం జరిగిందంటే ఎంతో గోరమనాన్ని తెలిపారు. పోలీసులంటే భయం లేకుండా పోయినదాన్ని అన్నారు. హైదరాబాద్ నగరంలో దుండగులు రైపోలు చూపించి డబ్బులు లేకెళ్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళపై రోజు రోజుకు దారుణాలు పెరుగుతూ.. అడ్డబిడ్డలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. అడ్వకేట్ కు సంబంధించిన ఏ లాయర్కెన ప్రొటెక్షన్ యాక్ట్ చట్టంలో ఉంటుందని, దానిని సవరణ చేసి దాదాపూ రెండు సంవత్సరాల నుండి బిల్లు పాస్ కాకుండా అస్సెంబ్లీలో పెండింగ్లో ఉందని తెలిపారు. త్వరగా బిల్లును పాస్ చేయాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. యువ న్యాయవాది స్వప్న హత్య సంబంచి రాష్ట్ర ముఖ్య మంత్రి వెంటనే స్పందించాలని అన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన నేరస్తులను జైల్లో పెట్టిన వారికి కఠిన శిక్ష పడాలని అన్నారు. లాయర్లు అందరూ కోర్టులో ధర్నా చేయాలని సూచించారు. ఫస్ట్ ట్రాక్ కోర్టులో త్వరతగతిన శిక్ష పడాలని అన్నారు. మరో అడ్డ బిడ్డలకు ఇలాంటి దారుణాలు జరగకుండా ఉండాలని, తెలిపారు. ఆ కుటుంబానికి గ్రామస్థులలో కలిసి అండగా ఉంటామాన్ని అన్నారు.



## 4 వార్డులో ఇంటింటికి బీఆర్ఎస్ అభ్యర్థి కసిని శ్రీకాంత్

**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 5 :** సంగారెడ్డి మున్సిపాలిటీలో ఎన్నికల హడావుడి ఊపందుకుంది. మున్సిపాలిటీలోని 4వ వార్డు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి కసిని శ్రీకాంత్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 4వ వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లకు వివరించారు. వార్డు అభివృద్ధికి స్వచ్ఛందంగా కృషి చేస్తానని అన్నారు. కాలనీవాసులో తన ప్రచారానికి సహకరిస్తున్నట్లు తెలిపారు.కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి చేయూతనివ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారత శక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ఫిబ్రవరి 5:** భారత శక్తి దినపత్రిక 2026 క్యాలెండర్ ను సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని ఐఐటి హైదరాబాద్ క్యాంపస్ పిఆర్వో వినయ్ కుమార్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో భారత శక్తి దినపత్రిక కథనాలు అభినందనీయమని ప్రశంసించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పత్రికలు వారదులుగా ఉంటాయన్నారు. క్యాంపస్ సంబంధించిన సమగ్ర విద్య సంబంధిత సమాచారాలను ఎప్పటికప్పుడు పత్రికలో ప్రచురిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తున్న యాజమాన్యానికి, జర్నలిస్టులకు ఆయన క్యాంపస్ తరపున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భారత శక్తి జిల్లా స్టాపర్ శ్రీకాంత్, పిఆర్ఓ ఆఫీస్ ఉద్యోగులు ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ నీరజ, ప్రాజెక్ట్ అసిస్టెంట్ మంజుల, ఫోటోగ్రాఫర్ పుష్పంధర్ తదితరులు పాల్గొన్నారు.

## 6 వార్డులో కాంగ్రెస్ ప్రచారానికి జోష్

- నవాజ్ కు లభిస్తున్న ప్రజా ఆదరణ
- గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ఫిబ్రవరి 5:** సంగారెడ్డి పట్టణంలోని 6 వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నవాజ్ కి వార్డు ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది.6వ వార్డులో గత కొన్నేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వార్డు అభివృద్ధిపై నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. ప్రస్తుతం వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ ప్రభుత్వ ద్వారానే సాధ్యమవుతున్నాయని తెలిపారు.6వ వార్డు ప్రజలు నవాజ్ ని కౌన్సిలర్‌గా గెలిపిస్తే, వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.



## అర్థిక సాయం అందజేత

**వలిగొండ, ఫిబ్రవరి 5 (వార్తా వేదిక సూర్య) :** వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన దుబ్బ సుక్కమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. గురువారం వారి కుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో రూ.5000 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, గ్రామ యువత, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు మున్సిపాలిటీ మొదటి వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**తొర్రూర్, ఫిబ్రవరి 05,(వార్త వేదిక సూర్య) :** తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 01వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తాళ్లపల్లి శ్రీలత రమేష్ గెలుపు కోసం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి .. ప్రతి ఇంటిని సందర్శించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని వివరించి, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాళ్లపల్లి శ్రీలత రమేష్ భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. 01వ వార్డులో త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఆమె తెలిపారు. తాళ్లపల్లి శ్రీలత రమేష్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వార్డు



అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, 01వ వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరు

*జిల్లా కాంగ్రెస్ నాయకుడు తడక వెంకటేశ్వర్లు*



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 5 (వార్తా వేదిక సూర్య) :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, కాంగ్రెస్ గెలుపును ఎవరు అడ్డుకోలేరని కాంగ్రెస్ జిల్లా నాయకుడు, 12వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు ధీమా వ్యక్తం చేశారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఆయన ఇంటింటికి ముమ్మ రంగ ప్రచారం చేశారు. చెయ్యి గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. పోచంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీత సత్యనారాయణ, గుండు ఉప్పలయ్య, బిజిలి కుమార్, వేముల ఆనంద్, పొట్ట బత్తిని బాలయ్య, ఆడపు అరవింద్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మాయమైపోతున్న రాయికుంట చెరువు పట్టించుకోని అధికారులు

- జెసిపి టిప్పర్లను వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు
- మంఖాల్‌లో రాయికుంట చెరువులో మట్టి నింపుతున్న భూమాపియా

**మహేశ్వరం, ఫిబ్రవరి 5 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం మండలం మంఖాల్ గ్రామంలో 67వ వార్డు పరిధిలో సర్వేనంబర్ 615, 614, లో రాయి కుంట చెరువు కబ్జాకు గురవుతున్న మహేశ్వరం మండలం రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్ శివగల్ల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ సుందర్, స్థానికులు ఊళ్ళ వెంకటేష్ యాదవ్, జగదీష్ యాదవ్, ఆరోపించారు, చెరువులు, కుంటలు, కబ్జా కాకుండా ప్రభుత్వం వాల్టో చట్టం తీసుకొచ్చిన సంబంధిత అధికారులు ల్యాండ్ మాఫియాకు, కబ్జాదారులతో కుమ్మక్కై చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు అని స్థానికులు విమర్శించారు , చెరువుకున్న ఫుల్ ట్యాంక్ లెవెల్ ( ఎఫ్ టి ఎల్ ) ఉన్న హద్దు రాళ్లు తొలగించి



10 టిప్పర్ వాహనాలలో, రెండు జెసిపిలతో మట్టిని తెచ్చి లెవెల్ చేయడం జరుగుతుంది, రావికుంట చెరువు కబ్జాకు పాల్పడుతుంటే స్థానికులు అడ్డుకుంటే, భూమాపియ్యవారు దౌర్జన్యానికి దిగుతున్నారని ఆరోపించారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువును కబ్జాకు పాల్పడుతున్న, వారిపై వాల్టో చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేసి చెరును కాపాడాలని కోరుతున్నారు, అడ్డుకున్న వారిలో మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్ శివగళ్ళ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ కప్పల సుందర్, స్థానికులు ఊళ్ళ వెంకటేష్, యాదవ్, జగదీష్‌యాదవ్, కే శ్రీనివాస్,ఆర్ ప్రకాష్,మంఖా ల్ రైతులు ఉన్నారు.



## ఖో ఖో లో మోడల్ స్కూల్ విద్యార్థులకు మొదటి బహుమతి

**వలిగొండ, ఫిబ్రవరి 5 (వార్తావేదిక సూర్య) :** భువనగిరి నియోజకవర్గం సీఎం కప్ – 2026 లో భాగంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భువనగిరిలో జరిగిన పోటీలలో వలిగొండ మోడల్ స్కూల్ విద్యార్థులు బాలుర విభాగంలో మొదటి బహుమతి పొందినట్లు ఫిజికల్ డైరెక్టర్ జి ఐలయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపల్ రయి సున్నీసా బేగం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## హస్తం గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు

**కెఎల్ఆర్ సమక్షంలో చేరిక**



**మహేశ్వరం ఫిబ్రవరి 5 వార్త వేదిక సూర్య :** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, మహేశ్వరం నియోజకవర్గం కోసం నిరంతరం శ్రమిస్తున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు బీఆర్ఎస్ నేతలు. కందుకూర్ మండలం బైరాగిగూడ సర్పంచ్ పల్స కృష్ణగౌడ్, సహా పలువురు నాయకులు మూడు రంగుల కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కెఎల్ఆర్, మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ , బీజేపీ పార్టీలు మహేశ్వరం నియోజకవర్గంలో ఉనికిని కోల్పోతున్నాయని స్పష్టం చేశారు. బైరాగిగూడ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని... గులాబీపార్టీని వీడి కాంగ్రెస్ లో చేరినట్లు కృష్ణగౌడ్ తెలిపారు. కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, దూరదృష్టి, ఫ్యూచర్ సిటీ, మహేశ్వరం అభివృద్ధిపై విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. కె ఎల్ ఆర్ , సమక్షంలో కాంగ్రెస్ లో చేరటం సంతోషంగా ఉందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు పాల్గొన్నారు.

## 1వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వెంకన్న విస్తృత ప్రచారం

**మోత్కూరు, ఫిబ్రవరి 05 (వార్తా వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ, వార్డులో ప్రచార పర్వంలో కాంగ్రెస్ పార్టీ పర్లేదు వెంకన్న ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం నాడు వార్డు పరిధిలో వందలాది ఓటర్లు పార్టీ , కార్యకర్తలు మద్దతు దాడులతో ఉచితంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈనెల 11న, జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు చెయ్యి గుర్తుపై ఓటేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తనను గెలిపించినట్లైతే వార్డు పరిధిలో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు , విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే మందుల సామేల్ కృషి చేస్తానని తన ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఓటరు మహాశయులను అభ్యర్థిస్తున్నారు.



## 2వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి మరియమ్మ ముమ్మర ప్రచారం



**మోత్కూరు, ఫిబ్రవరి 05 (వార్తా వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపాలిటీలో 2వ, వార్డు బారాస పార్టీ అభ్యర్థి మర్రి మరియమ్మ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గురువారంనాడు ఇంటింటికి బారాస నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, స్థానిక నాయకులు మర్రి అనిల్ కుమార్ ,బోడ శ్రీను కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి,గుంటి దేవా,నల్ల ప్రభాకర్ ,పానుగుల విష్ణుమూర్తి, కట్ట ఇంద్రజ్యోతి, బొడ్డుపల్లి సర్వయ్య ,యాకయ్య ' ఆనందం, మంజుల ,రజిత అమృత, అనూష ,మహేశ్వరి, రమ ,శాంత మల్లమ్మ ,రూప నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల నిబంధన తప్పకుండా పాటించాలి

**కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి బ్యూరో, ఫిబ్రవరి 5 వార్త వేదిక సూర్య:** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు 48 గంటల నిబంధన ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగిసే 48 గంటల ముందు ప్రచారాన్ని నిలిపివేయాలని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, మీడియా, ప్రసార సాధనాల ద్వారా ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలను కొనసాగించ కూడదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్ 2019 చట్టంలోని సెక్షన్ 209 ప్రకారం శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, మీడియా యాజమాన్యాలు 48 గంటల నిబంధనను ఖచ్చితంగా పాటించాలని, స్వేచ్ఛాయుత, పారదర్శకమైన ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని తెలిపారు.

## ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధి చేస్తా

- కూరపాటి జయమ్మ రాములు
- 8వ వార్డు సిపిఎం అభ్యర్థి



**మోత్కూరు ఫిబ్రవరి 05 (వార్తా వేదిక సూర్య ) :** మోత్కూరు మున్సిపాలిటీ ప్రజలు ఆశీర్వాదించి 8 వవార్డులో తనను గెలిపిస్తే అన్ని విధాలా వార్డును అభివృద్ధి చేస్తానని ఆ వార్డు అభ్యర్థి కూరపాటి జయమ్మ రాములు అన్నారు. గురువారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 8వ,వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ..అవినీతి రహిత పాలన కమ్యూనిస్ట్ లతోనే సాధ్యమన్నారు. ఎన్నికల కోసం వచ్చే అవకాశ వాదుల, అవినీతి పరులను ఈ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ,, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, ఆత్మకూరు ( ఎం) మండల కార్యదర్శి వేముల బిక్షం, సీనియర్ నాయకులు వనం శాంతి కుమార్,,కూరపాటి రాములు,, గుండు లక్ష్మి,, కందుకూరి నర్సింహ్మా ,పోచం లక్ష్మణ్,, కూరపాటి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## మోత్కూరు అన్ని రంగాలలో అభివృద్దే లక్ష్యం

**ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు ఫిబ్రవరి 05 (వార్తా వేదిక సూర్య ) :** మోత్కూరు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం నాడు మోత్కూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలలోనే అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తుందని తెలిపారు. మోత్కూరు పట్టణంలోని బిక్కేరువాగులో గత ఏడాది నీరు లేక రైతులు త్రీవ ఇబ్బందులు పడ్డారని....ఆ విషయం తన దృష్టికి రాగానే గంధమల్ల రిజర్వాయర్ నుండి మోత్కూరు నీరు అందించానన్నారు. ఈ వేసవిలో కూడా రైతులు ఇబ్బందులు పడకుండా బిక్కేరు వాగు నీరు అందించే విధంగా చర్యలు చేపడతానని పేర్కొన్నారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తానని పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, మిత్రపక్షమైన సిపిఐ అభ్యర్థులను 12 కు 12 వార్డులు గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, బిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి : కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ , ఫిబ్రవరి 5 (వార్తా వేదిక సూర్య ):** ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. గురువారం అయన నల్గొండ జిల్లా, అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నది ? లేనిది? పాఠశాల హెడ్మాస్టర్, అలాగే విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్ కు రేకులు కావాలని వంట సిబ్బంది హెడ్మాస్టర్ కోరిన కోరిక మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా తీర్మానం చేయించి అంచనాలు పంపించాలని చెప్పారు. నిర్మాణంలో ఉన్న బాలికల టాయిలెట్స్ ను పరిశీలించారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు బాగా చదవాలని, లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని సాధనకు కృషి చేయాలని చెప్పారు. కొందరు విద్యార్థులు యూనిఫార్మ్స్ ధరించకపోవడంపై కారణాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ ప్రతి విద్యార్థి పాఠశాలకు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి రావాలని చెప్పారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ భూభారపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా 130 వ సర్వే నంబర్ లో దరఖాస్తుదారు వతులోతు భాష పొలాన్ని తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం సర్వే నిర్వహించి వివరాలు పంపాలని తహసీల్దార్ ను ఆదేశించారు. పాత పట్టాదారు పాసు పుస్తకం లో పేరు ఉండి ఆన్లైన్లో కొత్త పాస్ పుస్తకం లోకి ఎక్కించేందుకు గాను జిల్లా కలెక్టర్ అక్కడికక్కడే అనుమతించారు.జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ వి.రాగ్యనాయక్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, తదితరులు ఉన్నారు.




# లింగోటంలో ఉపాధి పనుల తనిఖీ



**నాంపల్లి ఫిబ్రవరి 5:(వార్త వేదిక సూర్య) :** నల్గొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామంలో గురువారం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) నిర్వహించారు. గ్రామంలో గతంలో జరిగిన వివిధ అభివృద్ధి పనులను, కరువు పనులను అధికారులు మరియు గ్రామస్తుల సమక్షంలో నిశితంగా పరిశీలించారు.క్షేత్రస్థాయిలో పరిశీలించిన బి.ఆర్.పి. సంపత్ఈ తనిఖీ కార్యక్రమానికి బి.ఆర్.పి. సంపత్ హాజరై, రికార్డులను మరియు క్షేత్రస్థాయిలో జరిగిన పనులను పరిశీలించారు కూలీల మస్టర్ రోల్స్, రికార్డులు మరియు పని కొలతలను తనిఖీ చేశారు.ప్రభుత్వ నిధుల వినియోగంపై కూలీలను అడిగి తెలుసు కున్నారు.కూలీలకు సౌకర్యాలు కల్పించాలిపని ప్రదేశంలో ఉపాధి కూలీలకు ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు. నిధులు పక్కదారి పట్టకుండా, అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి లభించేలా చూడాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మేడిపల్లి ప్రవీణ్, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. పనుల నిర్వహణ పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మోదీ విధానాలపై పోరాటానికి సిద్ధం కావాలి

- సిఐటియు 12న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రం ఆవిష్కరణ
- ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి



**నాంపల్లి ఫిబ్రవరి 5(వార్త వేదిక సూర్య) :** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాల తో మోడీ మెడలు వంచుతామని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు గురువారం నాంపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రం సమ్మె బులిటెన్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. రైతాంగం కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడుతుంటే ఇవేమీ పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు.

బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు.ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాల కోసం భేరసారాల హక్కు కోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆశ వివోఏ మధ్యాహ్న భోజనం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని అసంఘటిత రంగా కార్మికులకు కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ఆపకపోతే ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు, మేధావులు అందరూ ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు గాదెపాక మరి యమ్మ, సులోచన, డ్రైవర్స్ యూనియన్ నాయకులు దుబ్బ శ్రీకాంత్ ,నాంపల్లి సతీష్, నేతల శ్రీశైలం,ఈరమ్మ రాములమ్మ పార్వతమ్మ నాగమ్మ రవితేజ,తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీకి షాక్

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బురాన్



దేవరకొండ ఫిబ్రవరి 5 ( వార్త వేదిక సూర్య):-దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ బురాన్ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన బురాన్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన తెలంగాణను కాపాడుకోవాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలి అని ఆయన కోరారు.ఇప్పుడు గెలిచిన కౌన్సిలర్లు ఐదేళ్లు ఉంటారు రెండేళ్లలో వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే అని ఆయన అన్నారు.కేసీఆర్ ముస్లిం మైనార్టీ పిల్లల చదువు కోసం ఆలోచించి రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు. షాదీ ముబారక్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక మైనార్టీల కోసం ఒక్క రూపాయి పని చేశారా అని ఆయన అడిగారు.రెండేండ్ల కాంగ్రెస్ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, రేవంత్ సర్కార్ పరిపాలనకు చరమగీతం పడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. రేవంత్ సర్కార్ ను గద్దె దించేందుకు ప్రజలు వారి ఓట్లతో గుణపాఠం చెప్పాలని... బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై వారి అమూల్యమైన ఓటు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి,గాజుల ఆంజనేయులు,నీల రవికుమార్,16వ అభ్యర్థి కేతావత్ రూప్లా నాయక్, పులిరాజ్ గౌడ్,జమీర్ బాబా, ఇలియాస్ పటేల్, ఇమ్రాన్,కేతావత్ లాలు, తదితరులు పాల్గొన్నారు.

# మీ కష్టాన్ని నా భుజాన వేసుకుంటా

## ప్రతి ఇంటికి అండగా ఉంటా
## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ ఫిబ్రవరి 5 ( వార్త వేదిక సూర్య): రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు దేవరకొండ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో స్థానిక కార్యకర్తలు,నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకుల కరుణాకర్ (వైస్) కి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడి పనిచేస్తోందని, పేదలు, మధ్యతరగతి వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.దేవరకొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం సాధిస్తే పట్టణాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు.దేవరకొండ పట్టణంలోని 17వ వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని, త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైస్ కరుణాకర్ కి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వమైన మద్దతు లభిస్తోందని, ప్రతి వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# బరిలో భారీ సంఖ్యలో ఇండిపెండెండ్లు

- నామినేషన్ల ఉపసంహరణ పూర్తి
- ఊపందుకున్న ప్రచారం
- మొత్తం 407 వార్డుల్లో ఏడుగురు ఏకగ్రీవం
- మిగిలిన వార్డులకు 1659 మంది అభ్యర్థులు పోటీ

**నల్గొండ, ఫిబ్రవరి 4, ( వార్త వేదిక సూర్య ):** ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది.నామినేషన్ల ఉపసంహరణ పూర్తవడంతో అసలు పోరు మొదలైంది.బరిలో నిలిచిన అభ్యర్థుల బలాబలాలను అంచనా వేస్తూ కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీతో పాటు ఇండిపెండెంట్లు,రెబల్స్ వ్యూహాత్మకంగా కదులుతున్నారు. మొత్తం 407 వార్డుల్లో ఏడుగురు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగిలిన 400 వార్డులకు 1659 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.భారీ సంఖ్యలో ఇండిపెండెంట్లు బరిలో ఉండటం ఈ ఎన్నికల ప్రధాన ప్రత్యేకతగా మారింది.అధికార,ప్రతిపక్ష పార్టీల కు రెబల్స్ బెడద కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది..

నల్లగొండ జిల్లాలో ఒక కార్పొరేషన్ తో పాటు ఆరు మున్సిపాలిటీల్లో మొత్తం 162 వార్డులు ఉండగా 648 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో 48 వార్డులకు 193 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్లో 48 డివిజన్లకు 221 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీల్లో 141 వార్డులు ఉండగా కోదాడలో మూడు, హుజూర్నగర్లో ఒక వార్డు ఏకగ్రీవం కావడంతో ప్రస్తుతం 137 వార్డులకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి.ఈ వార్డుల్లో 615 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా రు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీల్లో 104 వార్డులు ఉండగా రెండు వార్డులు ఏకగ్రీవం అయ్యాయి.మిగిలిన 102 వార్డులకు 396 మంది అభ్య ర్థులు పోటీ పడుతున్నారు. 'మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరి చింది.ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏడుగురు అభ్య ర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కోదాడ మున్సిపాలిటీలో దేవరపల్లి మల్లేశ్వరి,కట్టబోయిన జ్యోతి,ఎర్నేని కుసుమకుమారి, హుజూర్నగర్లో నాగలక్ష్మి,హాలియాలో సీతమ్మ, యాదగిరిగుట్టలో గుండ్లపల్లి వాణి భరత్,చౌటుప్పల్లో చింతల ఉమామహేశ్వరి ఏకగ్రీవంగా గెలిచారు.మరోవైపు టికెట్లు దక్కని పలువురు భారీ సంఖ్యలో ఇండిపెండెంట్లుగా,రెబల్స్ గా బరిలోకి దిగారు.దీంతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# ప్రతి ఒక్కరూ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అనుగ్రహం పొందాలి

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఫిబ్రవరి 5 ( వార్త వేదిక సూర్య):-ప్రతి ఒక్కరూ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని 5వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వార్ల దేవాలయంలో నిర్వహించిన 24వ ద్వాదశ జ్యోతి లింగాల అభిషేక మహోత్సవ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. ఈయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసంపై డ్రోన్

**మేడ్చల్, వార్త వేదిక సూర్య :** బౌరంపేట్ లో ఎమ్మెల్సీ రాజు నివాసం పై గుర్తు తెలియని వ్యక్తులు డ్రోన్ ఎగురవేసి చిత్రీకరించారు. అయన సిబ్బంది డ్రోన్ ఎగరడాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని డ్రోన్ ఎగురవేసిన వారిని పట్టుకొని విచారిస్తున్ఆరు. అక్రమంగా తన నివాస సముదాయంపై డ్రోన్ ఎగురవెయ్యడాన్ని సీరియస్ గా తీసుకున్న ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ప్రజాప్రతినిధి ఇంటిపై డ్రోన్ ఎగురవేసి తన రక్షణకు భంగం కలిగించడం పట్ల ఆందోళన వ్యక్తం చేసారు. పోలీసులు లోతైన విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, ఫిబ్రవరి, వార్త వేదిక సూర్య :** మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా నియోజకవర్గం లోని మహిళా సోదరీమణులకు 200 కుట్టు మిషన్లు మంజూరు అయ్యాయి. గురువారం లీ ప్యాలెస్ లో నిర్వహించిన పంపిణీ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై మైనారిటీ సంక్షేమ అధికారులతో కలిసి మహిళా సోదరీమణులకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సభనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే కుటుంబాలు బాగుంటాయని, మహిళా సోదరీమణులు తమ కాళ్లపై తాము నిలబడేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతనిస్తుందని అన్నారు.

రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. భవిష్యత్తులో కూడా మహిళల అభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి మధుకర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవానీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఇలియాజ్ అహ్మద్ ఇతర అధికారులు, నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ లో భూ వివాదం

## ఓ ప్రైవేట్ స్థలంలో నిర్మించిన ప్రహరి గోడ కూల్చివేత

**రంగారెడ్డి, ఫిబ్రవరి 5, వార్త వేదిక సూర్య :** రాజేంద్రనగర్ సన్ సిటి వద్ద ఓ ప్రైవేట్ స్థలంలో నిర్మించిన ప్రహరి గోడను, జేసిబీ తో దుండగులు కూల్చి వేసారు. దౌర్జన్యంగా ప్రైవేట్ స్థలం లోకి ప్రవేశించిన సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేసి హంగామా సృష్టించారు.స్థల యజమాని రవి యాదవ్ కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేసాడు. ఇరు వర్గాలకు వాగ్వివాదం జరిగి రవి యాదవ్ రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. 1935వ సంవత్సరం లో హైదర్ షాకోట్ సర్వే నెంబర్ 16,17,18,19 లో ఉన్న 39.24 ఎకరాలు యాదవ్ కుటుంబీకులు కొనుగోలు చేసారు. 39 ఎకరాల వ్యవసాయ పొలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అందులో 21 ఎకరాల పొలాన్ని 1971 సంవత్సరం లో ఇండియన్ ఆర్మీకి ఇచ్చాడు. సర్వే నెంబర్ 18/4 లో ఉన్న 35 గుంటల స్థలం లో వివాదం ప్రస్తుతం జరుగుతోంది. కొంత మంది ఆ స్థలం మా దంటూ నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి జేబీలతో రెచ్చిపోయారు. ఈ భూమి మాదంటే గొడవ.. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాడు భూ యజమాని రవి యాదవ్. 1935 నుంచి మా దగ్గర అన్ని ధ్రువీపత్రాలు ఉన్నాయని అంటున్నారు. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికి దౌర్జన్యం చేస్తున్నారు. న్యాయం చేయాలంటూ కోరుతున్నాడు.

# బొడ్డుపల్లి అశోక్‌కు 'డాక్టరేట్'



నాంపల్లి ఫిబ్రవరి 5(వార్త వేదిక సూర్య)నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మెల్లవాయి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి అశోక్ విద్యారంగంలో అత్యున్నత శిఖరాన్ని అధిరోహించారు. ఆయన చేసిన పరిశోధనలకు గుర్తింపుగా హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం (సురవరం ప్రతాప్ రెడ్డి ప్రాంగణం) నుండి డాక్టరేట్ (Ph.D) పట్టాను అందుకున్నారు.ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన అశోక్, ఎన్నో సవాళ్లను ఎదుర్కొని విద్యాభ్యాసం కొనసాగించారు. క్రమశిక్షణ, పట్టుదల కలిగితే ఏదైనా సాధించవచ్చని ఆయన నిరూపించారు. పరిశోధనా రంగంలో ఆయన చూపిన ప్రతిభను గుర్తించిన విశ్వవిద్యాలయం ఈ గౌరవ పట్టాను ప్రదానం చేసింది.మెల్లవాయి గ్రామ బిడ్డ ఇంతటి ఉన్నత స్థాయికి చేరుకోవడంపై గ్రామస్థులు మరియు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అశోక్ సాధించిన ఈ విజయం మండలంలోని ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు.

## రైల్వే ట్రాక్‌పై ఘోర ప్రమాదం..

### ఒక్కసారిగా గాలిలో ఎగిరిపడ్డ మహిళ

**న్యూఢిల్లీ :** కలప స్మగర్ల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఓ ప్యాసింజర్ రైళ్లలో దుంగలను అక్రమంగా స్మగ్లింగ్ చేస్తున్నారు. రైల్వే ట్రాక్‌పై దుంగలు పెట్టారు. రైలు వచ్చిన వెంటనే అందులోకి ఎక్కించి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారు. దీంతో ఓ మహిళ పట్టాలు దాటుతున్న సమయంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రైలు దూసుకురావడంతో ట్రాక్‌పై ఉన్న కర్ర ఎగిరి సదరు మహిళకు తగిలింది. దీంతో మహిళ గాల్లోకి ఎగిరి పడింది. బీహార్‌లోని పహార్‌పూర్ రైల్వే స్టేషన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. రెప్పపాటులో జరిగిన ప్రమాదంలో సదరు మహిళ తీవ్రంగా గాయపడింది. ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. వైరల్ వీడియోలో రైల్వే పట్టాల మధ్యలో చెక్క దుంగలను ఉంచారు. ఓ మహిళ రైల్వే పట్టాలు దాటుతుండగా ఓ రైలు రావడంతో అక్కడ నిలబడి ఉంది. రైలు వెళ్తుండగా ఆ మహిళకు ఏమి జరగలేదు. కానీ, మరొక రైలు అవతలి పట్టాల నుంచి వెళ్లగానే ఒక దుంగ ఎగిరి మహిళపై పడింది. ప్రమాదం తర్వాత మహిళ తీవ్ర గాయాలయ్యాయి. హైస్పీడ్ రైలు రైల్వే పట్టాల మధ్యలో ఉంచిన చెక్క దుంగలను ఢీకొట్టింది. దీని వల్ల ఒక దుంగ దూకి పట్టాల దగ్గర నిలబడి ఉన్న మహిళ వైపు దూసుకువచ్చింది. దీంతో ఆమె తీవ్రంగా గాలయ్యాయి. పహార్పూర్ స్టేషన్ నుంచి అక్రమ రవాణా చేయడానికి దుంగలను రైలు నుంచి దించుతున్నట్లు సమాచారం. ఎదురుగా వేగంగా వస్తున్న రైలు ట్రాక్ మధ్య పడి ఉన్న దుంగలను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. స్మగ్లర్ల కోసం రిస్క్ తీసుకోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం సర్వసాధారణంగా మారింది. కదులుతున్న రైలు ఎక్కడం, కదులుతున్న రైలు దిగడం.. రైల్వే స్టేషన్‌లో పట్టాలు దాటడం ఇబ్బందులకు దారితీస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఔషధ మొక్కలకు స్థానికత ధ్రువపత్రాల జారీకి డిజిటల్ పోర్టల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:**
పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ పరిధిలోని చట్టబద్ధ సంస్థ అయిన జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ (ఎన్‌బీఏ) ఒక డిజిటల్ పోర్టల్‌ను ప్రారంభించింది. సాగు చేసిన ఔషధ మొక్కలను అందుబాటులోకి తీసుకురావడానికీ, మినహాయింపుల ప్రయోజనాలను పొందడానికీ వీలు కల్పించేలా సంబంధిత భాగస్వాములకు స్థానికత ధ్రువపత్రాలను ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఈ పోర్టల్ అందిస్తుంది.
దరఖాస్తు ప్రక్రియను చేపట్టడానికి, స్థానికత ధ్రువపత్రాలను జారీ చేసే సింగిల్ విండోగా, పూర్తి ఆన్‌లైన్ విధానంగా ఈ పోర్టల్ పని చేస్తుంది. ఈ సేవలను https://absefiling.nbaindia.in/ ద్వారా పొందవచ్చు.
2023 జులై 25న లోక్‌సభలో, 2023 ఆగస్టు 1న రాజ్యసభలో జీవ వైవిధ్యం (సవరణ) చట్టం 2023 ఆమోదం పొందింది. 2024, 2025లో ఈఎఫ్‌సీసీ మంత్రిత్వ శాఖ జీవవైవిధ్య నియమాలను నోటిఫై చేసింది.
సవరించిన చట్టాన్ని అమల్లోకి తీసుకురావడానికి, ఆయుష్, విత్తన విభాగాలు, పరిశోధనా సంస్థలతో సహా సంబంధిత వర్గాల్లో విధాన అవసరాలను తీర్చడానికి జీవవైవిధ్య నియమాలను 2024, 2025లో పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. సాగు చేసిన ఔషధ మొక్కలకు నిర్దేశిత డిజిటల్ పోర్టల్ ద్వారా స్థానికత ధ్రువపత్రాలను ఎలక్ట్రానిక్ పద్ధతిలో జారీ చేసే వెసులుబాటును సవరించిన నియమాలు అందిస్తాయి.

## మరణించిన వారి ఆధార్ తొలగింపు

### మోసాలను నివారించేందుకు

### 2.5 కోట్లకు పైగా మరణించిన వారి ఆధార్ కార్డుల తొలగింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 :**
ఆధార్ డేటాబేస్ కచ్చితత్వాన్ని, విశ్వసనీయతను పరిరక్షించడంలో భాగంగా ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 2.5 కోట్లకు పైగా మరణించిన వారి ఆధార్ కార్డులను యునీక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) తొలగించింది. ప్రపంచంలోనే అతి పెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ ఆధార్. దాదాపు 134 కోట్ల సజీవ ఆధార్ కార్డుదారులు ఉన్నారు.ఒక వ్యక్తి మరణించినట్లయితే. సంక్షేమ ప్రయోజనాలను పొందేందుకు అతడు/ఆమె గుర్తింపును దుర్వినియోగం చేయకుండా ఉండటానికి లేదా అనధికారికంగా ఉపయోగించడానికి వీలు లేకుండా చేయడానికి ఆధార్ కార్డును డీయాక్టివేట్ చేస్తారు. వ్యక్తి మరణం నమోదయిన రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం ఆధార్‌లో చిరునామాగా నమోదైన రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం వివరాలు వేరుగా ఉండవచ్చు. గుర్తింపు మోసాలను అరికట్టేందుకు చేపట్టిన ప్రయత్నాలు
దేశంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి మోసాలు లేకుండా లబ్ధిదారులకు అందించేందుకు అనేక చర్యలు తీసుకున్నారు.
**బయోమెట్రిక్ లాక్/అన్‌లాక్ ఫీచర్..**
దుర్వినియోగాన్ని నివారించేందుకు ఆధార్ నంబర్‌ను ఆ వ్యక్తి తన బయోమెట్రిక్స్‌తో లాక్ చేసుకొనే వీలును ఇది కల్పిస్తుంది.ఆధార్ నంబరు ఉన్న వ్యక్తికి ఆధార్ లాక్/అన్‌లాక్ సౌకర్యం. మోసపూరిత గుర్తింపును నివారించడానికి, లావాదేవీ సమయంలో లబ్ధిదారుడు భౌతిక హాజరును నిర్ధారించేందుకు 'లైవ్‌నెస్ డిటెక్షన్ ఫీచర్'తో ముఖ గుర్తింపు అమలవుతోంది.




**ఆఫ్‌లైన్ ధ్రువీకరణ:** ఆఫ్‌లైన్ గుర్తింపు ధ్రువీకరణ కోసం ఆధార్ అనుసంధానిత క్యూఆర్ కోడ్ వినియోగం, కాగితరహిత ఆధార్ ఆఫ్‌లైన్ ఈకేవైసీ, ఈఆధార్, ఆధార్ ధ్రువీకృత క్రెడెన్షియల్స్ వినియోగాన్ని ప్రోత్సహించడం.
ఆధార్ కార్డు దారుల కీలక సమాచారాన్ని ఏ రూపంలోనూ యూఐడీఏఐ పంచుకోదు.
**భద్రమైన డేటా స్టోరేజీ:** ఆధార్ నంబర్లను ఎన్‌క్రిప్టెడ్ విధానంలో భద్రపరిచేలా ఆధార్ డేటా వాల్టులను తప్పనిసరిగా ఉపయోగించాలని సంబంధిత సంస్థలకు సూచించారు.
**డేటాబేస్ శానిటైజేషన్:** ఎప్పటికప్పుడు నకిలీలను తొలగించడం, చనిపోయిన వ్యక్తులకు సంబంధించిన ఆధార్ కార్డుల డీయాక్టివేషన్ జరుగుతుంది. యూఐడీఏఐ జాబితాలో పొందుపరిచిన డాక్యుమెంట్ల ఆధారంగా మాత్రమే ఆధార్ కార్డు వివరాలను అప్‌డేట్ చేసుకోవాలి. తమ ధ్రువీకృత ఆధార్ నంబర్ క్రెడెన్షియల్‌స్‌ను భద్రంగా, సులభంగా ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ సీకింగ్ ఎంటిటీస్ (ఓవీఎస్ఈ)తో పంచుకొనేందుకు కొత్త ఆధార్ యాప్‌ను యూఐడీఏఐ ప్రారంభించింది. బుధవారం లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ సమాచారాన్ని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద అందించారు.

# కాంగ్రెస్ పౌరులను సమస్యగా చూసింది

### రాజ్యసభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ :**
కాంగ్రెస్ పార్టీ ఈ దేశ పౌరులను ఒక సమస్యగా చూసిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం రాజ్యసభలో ఆరోపించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానం ఇచ్చేందుకు సభకు వచ్చిన ప్రధాని మోడీ ప్రతిపక్ష పార్టీలను లక్ష్యంగా చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మానసిక స్థితిని గురించి మాట్లాడుతూ, ఒకసారి ఇందిరాగాంధీ ఇరాన్ పర్యటనకు వెళ్లారు, ఒక ఉపన్యాసంలో తన తండ్రి నెహ్రూజీతో జరిగిన సంభాషణను ఉటంకించారు. ఎవరైనా నా తండ్రిని ఆయనకు ఎన్ని సమస్యలు ఉన్నాయని అడిగితే, ఆయన 35 కోట్లు అని సమాధానం చెప్పేవారని ఆమె అన్నారని ప్రధాని ఉటంకించారు. ఆ సమయంలో దేశ జనాభా 35 కోట్లు అని ఆయన అన్నారు.
రాహుల్ గాంధీ కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టూను ద్రోహి అని పేర్కొనడాన్ని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పార్టీ సిక్కులను ద్వేషిస్తుంది అని ఆరోపించారు. కాంగ్రెస్‌కు సిక్కు వ్యతిరేక మనస్తత్వం ఉందని, రాహుల్ సిక్కు సమాజాన్ని అవమానించారని ప్రధాని విమర్శించారు.
లోక్‌సభలో ప్రతిపక్షాలు చేసిన గందరగోళాన్ని ప్రస్తావిస్తూ, భారత రాష్ట్రపతికి పెద్ద అవమానమని పేర్కొన్నారు. పదే పదే రాష్ట్రపతిని కాంగ్రెస్ అవమానించిందని, ఆమె ఎన్నిక తర్వాత ఉపయోగించిన భాష సిగ్గుచేటైందని ప్రధాని విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు పదే పదే లోక్‌సభలో అంతరాయం కలిగించడం అన్నది ఆ పదవిని అవమానించడమే అని, ఈ విధంగా ప్రవర్తించేవారికి రాజ్యాంగం గురించి నైతిక హక్కు ఉండదని ప్రధాని పేర్కొన్నారు.
అస్సాంలోని ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ పార్టీ అమలు మీద కన్నా ఊహల మీద దృష్టి పెట్టిందని ఆరోపించారు. తన ప్రభుత్వం సమీక్షించి, పూర్తి చేసిన అస్సాంలోని బొగిబీల్ బ్రిడ్జ్ ప్రాజెక్టును ప్రస్తావిస్తూ, దానిని ఏళ్ల తరబడి స్తంభింపచేసి ఉంచారన్నారు. తాము దానిని పూర్తి చేసి అస్సాం, ఈశాన్య ప్రాంతంలో ఒక కీలక కేంద్రంగా మార్చామన్నారు.



ప్రణాళికా సంఘంపై కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుంటూ, మాజీ ప్రధాని, కాంగ్రెస్ నాయకురాలు ఇందిరా గాంధీ తానే దానిని ప్రారంభించానని చేసిన వ్యాఖ్యలను ఉటంకించారు. కానీ, దానిని ఆమె తండ్రి ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు.
కాంగ్రెస్ రైతులను వంచించిందని, ముఖ్యంగా సన్నకారు, చిన్న రైతులను విస్మరించి, వారి అవసరాలను నిర్లక్ష్యం చేసిందన్నారు. తన ప్రభుత్వం వారి బాధను అర్థం చేసుకుని, రెండు హెక్టార్లకన్నా తక్కువ భూమిగల 10 కోట్ల మంది రైతులకు పిఎం కిసాన్ యోజన తోడ్పాటునందించామన్నారు.
కాంగ్రెస్ పార్టీకి ప్రణాళిక, దార్శనికత లేవని ప్రధాని మోడీ విమర్శించారు. వోటు బ్యాంకు రాజకీయాలపై దృష్టి పెట్టేవారు ఎన్నటికీ కీలక రంగాలను బలోపేతం చేయడంపై దృష్టిపెట్టరని, కాంగ్రెస్‌కు దార్శనికత లేకపోవడం వల్ల దేశం కష్టపడ్డదని అన్నారు. కాంగ్రెస్‌కు ప్రణాళిక, దూరదృష్టికానీ లేకపోవడం తన ప్రభుత్వం వారి తప్పులను సరి చేయడానికి ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తోందని ప్రధాని అన్నారు. ఎవరైతే అలసిపోయారో లేదా వెళ్లిపోయారో, వారు ఏదో ఒక రోజున దేశంలో ప్రస్తుత పరిస్థితిని ఎందుకు సృష్టించారన్న ప్రశ్నకు జవాబివ్వవలసి ఉంటుందని ఆయన అన్నారు.
కాగా, ప్రతిపక్ష నాయకులిద్దరినీ మాట్లాడటానికి అనుమతించడం లేదు,' అని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. మేము లోక్‌సభలో, అలాగే రాజ్యసభలో కొన్ని విషయాలను లేవనెత్తాలనుకున్నాము. అందులో ఒకటి ప్రజాస్వామ్యానికి అనుకూలంగా, మరొకటి ప్రజాస్వామ్యాన్ని కాపాడటం ద్వారా ప్రజలకు ఉపశమనం కలిగించడం. మేము నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నాము, కానీ లోక్‌సభలో, అలాగే రాజ్యసభలో ప్రతిపక్ష నాయకులను మాట్లాడనివ్వకూడదని వారు మొండిగా ఉన్నారు అని ఆయన ఆరోపించారు.
రాజ్యసభలో గందరగోళం ప్రతిపక్ష ఎంపీలు గందరగోళం చేస్తుండగా, ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే వయసు దృష్ట్యా ఆయనను కూర్చొని నినాదాలివ్వనివ్వండని సభ చైర్మన్‌ను ప్రధాని కోరారు.
వేగంగా వికసిత్ భారత్ దిశగా భారత్ పరుగులు తీస్తోందని ప్రధాని మోడీ అన్నారు. జీవితంలోని అన్ని కోణాలలో మార్పుల శకం ప్రారంభమైందని అంటూ వికసిత్ భారత్ దిశగా కొద్ది ఏళ్ల కిందట ప్రారంభించిన ప్రయాణంలో వేగవంతమైన అభివృద్ధిని చూశామన్నారు.

## హోలీ పండుగ వేళ 160 ప్రత్యేక రైళ్లు

### ఎస్సీఆర్ భారీ ముందడుగు

**సికింద్రాబాద్ :** ఎస్సీఆర్ రికార్డు స్థాయిలో 160 హోలీ ప్రత్యేక రైళ్లను నడపనుంది ప్రయాణికుల సౌకర్యవంతమైన ప్రయాణం కోసం ఇండియన్ రైల్వేస్ తన నెట్‌వర్క్‌లో 1,410కి పైగా హోలీ ప్రత్యేక రైళ్లను నడపడానికి ప్రణాళిక వేసింది మరియు ఈ సంఖ్య 1500 వరకు పెరిగే అవకాశం ఉంది.
ఈ ప్రత్యేక రైళ్లు మార్చి నెలలో నడవనున్నాయి. 2025 హోలీ పండుగ కోసం, మొత్తం 1,144 ప్రత్యేక రైలు ట్రిప్పులను నడిపారు. రాబోయే హోలీ పండుగ సందర్భంగా ప్రయాణికులకు సౌకర్యవంతమైన మరియు ఇబ్బంది లేని ప్రయాణాన్ని అందించడానికి, దక్షిణ మధ్య రైల్వే (SCR) 160 ప్రత్యేక రైళ్లను నడపడానికి ప్రణాళిక వేసింది. ఈ పండుగ సమయంలో ప్రయాణికుల రద్దీని తీర్చడానికి మరియు ప్రధాన గమ్యస్థానాల మధ్య సులభమైన కనెక్టివిటీని నిర్ధారించడానికి ఈ ప్రత్యేక సేవలు ఉద్దేశించబడ్డాయి. ఈ ప్రత్యేక రైళ్లు మార్చి నెలలో నడవనున్నాయి. ఈ రైళ్లు ఎస్సీఆర్ పరిధి నుండి బయలుదేరి, దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన గమ్యస్థానాలను కలుపుతాయి.



కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తూ, ఎస్సీఆర్ నుండి నడిచే ఈ ప్రత్యేక రైళ్లు విశాఖపట్నం, పాట్నా, రాజ్‌కోట్, షోలాపూర్, బిలాస్‌పూర్, దానాపూర్, రక్సాల్, నహర్‌లగూన్, హజ్రత్ నిజాముద్దీన్, షాలిమార్, హిసార్, లక్నో, శాంత్రగాచి, మాల్దా టౌన్, ఛప్రా మరియు అనేక ఇతర ముఖ్యమైన గమ్యస్థానాల వంటి కీలక మార్గాలను కవర్ చేస్తాయి. ఈ అన్ని గమ్యస్థానాల నుండి తిరుగు ప్రయాణ సేవలను కూడా ప్రణాళిక చేశారు, ఇది రెండు వైపులా ప్రయాణించే ప్రయాణికులకు సమతుల్యమైన కనెక్టివిటీ మరియు సౌకర్యాన్ని అందిస్తుంది.
ఈ అదనపు సేవలు కాలానుగుణ డిమాండ్‌ను తీర్చడం ద్వారా రద్దీని గణనీయంగా తగ్గిస్తాయి, భారతదేశంలోని అనేక ప్రాంతాలకు ప్రత్యక్ష కనెక్టివిటీని అందిస్తాయి, ప్రయాణాలను వేగవంతంగా మరియు మరింత సౌకర్యవంతంగా చేస్తాయి, మెరుగైన జనసమూహ నిర్వహణ, సురక్షితమైన ప్రయాణం మరియు మొత్తం మీద మెరుగైన ప్రయాణ అనుభవాన్ని నిర్ధారిస్తాయి.
ప్రధాన పండుగల సమయంలో ప్రయాణికుల సౌకర్యం, భద్రత మరియు సమర్థవంతమైన కార్యకలాపాలను నిర్ధారించడానికి దక్షిణ మధ్య రైల్వే కట్టుబడి ఉంది.

## రాజ్యసభలో విమర్శలు,స్పష్టీకరణలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 :**
ప్రతిపక్ష సభ్యుల నిరసనల నడుమ ప్రారంభమైన లోక్‌సభను కొద్ది నిమిషాల్లోనే 12 గంటల వరకు వాయిదా వేయడంతో, పార్లమెంటు గురువారం కూడా తాజా అంతరాయాలను చవి చూసింది. రాజ్యసభలో ప్రభుత్వానికి, ప్రతిపక్షానికీ మధ్య తీవ్రమైన వాదన జరిగింది. ప్రతిపక్ష నాయకుడు అయిన రాహుల్ గాంధీని అధికార పక్షం సభలో మాట్లాడనివ్వలేదని, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించడంతో వివాదం ప్రారంభమైంది.
దీనిని కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు తిరస్కరించి, సభ నియమాలకు అనుగుణంగా జరుగుతుందే తప్ప, వేరొకరి ఇష్టాల ప్రకారం జరుగదని, అది అందరికీ చెందిందని సమాధానం చెప్పారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు దాదపు 40 నిమిషాలు కేటాయించారని, కానీ ఆయన నియమాలను ఉల్లంఘించి మాట్లాడారంటూ, రాహుల్ గాంధీని మాట్లాడకుండా అడ్డుకున్నారడం సరికాదని అన్నారు.
బీజేపీ నాయకుడు జెపి నడ్డా కూడా ప్రతిపక్షంపై విమర్శలు గుప్పించారు. లోక్ సభలో లేవనెత్తిన సమస్యలకు సమాధానం చెప్పేందుకు ప్రధాన మంత్రి సిద్ధంగా ఉన్నప్పటికీ, సభ జరుగకుండా అడ్డుకున్నారన్నారు. అనంతరం, ప్రతిపక్ష సభ్యులు రాజ్యసభ నుంచి వాకౌట్ చేసినప్పటికీ, సభా కార్యకలాపాలు కొనసాగాయి

## ఆర్ఏసీకి పూర్తి ఛార్జీ సరికాదు

**న్యూఢిల్లీ :** రైలు ప్రయాణంలో ఆర్ఏసీ కేటగిరి కింద బుక్ చేసుకున్న టికెట్లకు పూర్తి ఛార్జీ వసూలు చేయడం సమర్థనీయం కాదని పార్లమెంటరీ కమిటీ పేర్కొంది. ఆర్ఏసీలోనే ఉండి బోర్డింగ్ సమయంలో బెర్త్ లభించని ప్రయాణికులకు ఛార్జీలో కొంత మేర తిరిగి ఇవ్వాలని సూచించింది. ఇందుకోసం ప్రత్యేక వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపింది. "పంక్చువాలిటీ అండ్ ట్రావెల్ టైమ్ ఇన్ ట్రైన్ ఆపరేషన్స్ ఇన్ ఇండియన్ రైల్వేస్" పేరుతో పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో ప్రజాపద్దుల కమిటీ పేర్కొంది. ప్రస్తుతం ఆర్ఏసీ కింద బెర్త్ బుక్ చేసుకునే ప్రయాణికుల నుంచి పూర్తి మొత్తంలో టికెట్ ఛార్జీ వసూలు చేస్తున్నారు.

## ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ రిలీజ్

### *ఈ నెల 24వ తేదీ దరఖాస్తుకు తుది గడువు*

**న్యూఢిల్లీ :** నిరుద్యోగులకు గుడ్‌న్యూస్. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. యూపీఎస్సీ అధికారికంగా ఓ ప్రకటనను జారీ చేసింది. నోటిఫికేషన్ ద్వారా 933 పోస్టులను భర్తీ చేయనుంది. వీటితోపాటు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో మరో 80 పోస్టుల భర్తీకి కమిషన్ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది.
**దరఖాస్తు ప్రక్రియ..**
సివిల్స్–2026కు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఈ నెల 4 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. ఈ నెల 24వ తేదీ సాయంత్రం 6 వరకు దరఖాస్తు గడువు విధించారు.
**ముఖ్యమైన తేదీలు..**
యూపీఎస్సీ ప్రకటించిన క్యాలెండర్ ప్రకారం మే 24వ తేదీన ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి ఆగస్టు 21 నుంచి మెయిన్స్ ప్రారంభమవుతాయి. ప్రిలిమ్స్ పూర్తిగా ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటుంది. ఎగ్జామ్‌లో నెగెటివ్ మార్కింగ్ విధానాన్ని ఉంటుంది. మెయిన్స్ మాత్రం వివరణాత్మక పద్ధతిలో జరుగుతుంది. రెండింటిలో రాణించిన అభ్యర్థులకు చివరగా ఇంటర్వ్యూ నిర్వహించి తుది ఎంపిక జాబితాను రూపొందిస్తారు.
**విద్యార్హత, వయస్సు:** ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా చివరి ఏడాది చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆగస్టు 1, 2026 నాటికి అభ్యర్థులు 21 నుంచి 32 ఏళ్ల మధ్య ఉండాలి. SC, ST, OBC, దివ్యాంగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో మినహాయింపు ఉంటుంది.
**దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.100గా నిర్ణయించారు. మహిళలు, SC, ST, దివ్యాంగులకు ఫీజు నుంచి పూర్తి మినహాయింపు ఉంటుంది.
**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు..**
తెలుగు రాష్ట్రాల అభ్యర్థుల కోసం ప్రధాన నగరాల్లో ఎగ్జామ్ సెంటర్లను ఏర్పాటు చేశారు.
**ప్రిలిమ్స్ కేంద్రాలు:** హైదరాబాద్, హనుమకొండ, విజయవాడ, విశాఖ, తిరుపతి, అనంతపురం..
**మెయిన్స్ కేంద్రాలు:** తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విజయవాడలో మెయిన్స్ ఎగ్జామ్స్ జరుగుతాయి.
వివరాల కోసం యూపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ https://upsconline.nic.in/ను సందర్శించవచ్చు.

## శ్రీలంక చేరిన బుద్ధుని పవిత్ర అవశేషాలు

**కొలొంబో, ఫిబ్రవరి 5 :**
బుద్ధునికి చెందిన దేవ్‌నీమోరీ పవిత్ర అవశేషాలు శ్రీలంకకు చేరుకోవడం, అక్కడ వాటి ప్రదర్శనను నిర్వహించడం భారత్, శ్రీలంకల మధ్య గల ప్రగాఢ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, నాగరికత సంబంధాలకు ప్రతీకగా నిలవడంతో పాటు, రెండు దేశాల ఉమ్మడి బౌద్ధ వారసత్వంలో ఇమిడిపోయి ఉన్న చిరకాల సంబంధాల్ని మరింత బలోపేతం చేస్తుంది.
భారతీయ వైమానిక దళ ప్రత్యేక విమానంలో శ్రీలంక చేరిన పవిత్ర అవశేషాలకు భారత్‌శ్రీలంక ప్రోటోకాల్‌కు అనుగుణంగా పూర్తి అధికార మర్యాదలను అందించారు. గుజరాత్ గవర్నరు



ఆచార్య దేవ్‌వ్రత్, గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవీల నాయకత్వంలో ఒక ఉన్నత స్థాయి భారతీయ ప్రతినిధి వర్గం పవిత్ర అవశేషాల వెంట వెళ్లింది. ఈ ప్రతినిధి వర్గంలో సీనియర్ బౌద్ధ భిక్షువులు, ప్రభుత్వ అధికారులతో పాటు ఇతర ప్రముఖులు కూడా ఉన్నారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2025 ఏప్రిల్లో అధికారిక పర్యటనకు శ్రీలంక వెళ్లినప్పుడు ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంబంధాలను విస్తరించుకోవడానికి భారత్ కట్టుబడి ఉంటుందని ప్రకటించారు. ఆ ప్రకటనకు తరువాయిగా చేపట్టిన చర్యే ఇప్పటి ప్రదర్శన. ప్రధానమంత్రి ఆ పర్యటనలో, బౌద్ధ సంబంధాల వ్యాప్తికి 2020వ సంవత్సరంలో ప్రకటించిన 15 మిలియన్ అమెరికా డాలర్ల గ్రాంటుకు అదనంగా అనురాధపురాలో సేక్రెడ్ సిటీ కాంప్లెక్స్ ప్రాజెక్టు అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందిస్తామని కూడా ప్రకటించారు.
దేవ్‌నీమోరీ పవిత్ర అవశేషాల ప్రదర్శనను కొలంబోలోని పావన గంగారామయా ఆలయంలో 2026 ఫిబ్రవరి 4న శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిసనాయకే, గుజరాత్ గవర్నరు, గుజరాత్ ఉప ముఖ్యమంత్రిలతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గంగారామయా ఆలయం ముఖ్య ప్రతినిధి డాక్టర్ కిరిందే అసాజీ థెరో కూడా పాల్గొన్నారు.

### ప్రధాని కృతజ్ఞతలు

కొలంబోలోని పావన గంగారామయా ఆలయంలో దేవ్‌నీమోరీ పవిత్ర అవశేషాల ప్రదర్శనను ప్రారంభించినందుకు శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిశనాయకేకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృతజ్ఞతలు తెలిపారు.
శ్రీలంకలో 2025వ సంవత్సరం ఏప్రిల్లో తాను పర్యటించిన సందర్భంగా ఈ పవిత్ర అవశేషాలను శ్రీలంకకు తీసుకురావాలని, అక్కడి ప్రజలకు శ్రద్ధాంజలి ఘటించే అవకాశమివ్వాలని తాను తీసుకున్న నిర్ణయాన్ని ప్రధానమంత్రి గుర్తుకుచేసుకొన్నారు.
భారత్, శ్రీలంక మధ్య శతాబ్దాలుగా కొనసాగుతూన్న ఉమ్మడి వారసత్వం, సాంస్కృతిక బదిలీలతోనూ, పటిష్ఠమవుతున్న ప్రగాఢ నాగరికతాపరమైన, ఆధ్యాత్మికపరమైన సంబంధాలతోనూ ముడిపడి ఉన్నాయని మోడీ ఉద్ఘాటించారు. దేవ్‌నీమోరీ పవిత్ర అవశేషాలు శ్రీలంకకు చేరుకోవడం రెండు దేశాల మధ్య దీర్ఘకాలంగా పెనవేసుకొన్న ఆధ్యాత్మిక బంధానికో నిదర్శనంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. "దేవ్‌నీమోరీ పవిత్ర అవశేషాలను కొలంబోలోని పావన గంగారామయా ఆలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచి, ఆ ప్రదర్శనను ప్రారంభించినందుకు శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిసానాయకేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## మేఘాలయ గనిలో పేలుడు 16 మంది మృతి

**షిల్లాంగ్, ఫిబ్రవరి 5 :**
మేఘాలయలోని తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలో ఉన్న ఒక అనుమానిత చట్టవిరుద్ధ ర్యాట్ హోల్ మైనింగ్ బొగ్గు గనిలో గురువారం జరిగిన డైనమైట్ పేలుడులో కనీసం 16 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా పలువురు గని లోపల చిక్కుకుని ఉంటారని భావిస్తున్నారు. రాట్ హోల్ మైనింగ్ అంటే గనిలో సన్నటి సొరంగాలను తవ్వి, కార్మికులు ఆ ఇరుకైన సొరంగాల్లో అదనపు బొగ్గు కోసం పాకేలా చేస్తారు.
ఈ దుర్ఘటన జరిగిన సమయంలో గనిలో ఎంతమంది కార్మికులు ఉన్నారనేది ఇంకా స్పష్టంగా తెలియక పోయినప్పటికీ, ఇప్పటివరకు 16 మంది కార్మికుల మృతదేహాలను వెలికితీసినట్లు పోలీసులు ధృవీకరించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నందున, ఇంకా ఎక్కువ మంది చిక్కుకుని ఉంటారని భయపడుతున్నట్లు డీజీపీ ఐ నోంగ్‌రాంగ్ తెలిపారు. అత్యవసర సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. డిజిపి ప్రకారం, ఉదయం బొగ్గు తవ్వకాల సమయంలో థాంగ్స్కు ప్రాంతంలో పేలుడు సంభవించింది. అయితే, ఇది చట్టవిరుద్ధమని భావిస్తున్నారు.
గాయపడిన ఒక వ్యక్తిని సుత్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తొలుత తీసుకువెళ్లినప్పటికీ, తదుపరి చికిత్స కోసం షిల్లాంగ్‌లోని ఆసుపత్రికి తరలించినట్టు తూర్పు జైంతియా హిల్స్ ఎస్పీ వికాశ్ కుమార్ తెలిపారు. ఆ గని చట్టవిరుద్ధంగా కొనసాగుతోందా అన్న ప్రశ్నకు స్పందిస్తూ, అలాగే ఉందని, అయితే ఈ పేలుడు కారణమేమిటన్నది ఖరారు కాలేదని, వివరణాత్మక దర్యాప్తు కొనసాగుతోందని కుమార్ తెలిపారు.



మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ కె సంగ్మా దీని పై స్పందిస్తూ, ఈ దురదృష్టకర ఘటనలో తమ సన్నిహితులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపమంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌పై తన సంతాపాన్ని తెలిపారు.
ఈ ఘటనలోకి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తుకు ఉత్తర్వులు జారీ చేసిందని, దీనికి ఎవరు బాధ్యులో వారిని శిక్షిస్తామని ఆయన అన్నారు. దీనికి బాధ్యులైనవారు కఠినమైన చట్టపరమైన చర్యలను ఎదుర్కొంటారన్నారు. ప్రజల ప్రాణాల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేదని సంగ్మా తెలిపారు.
నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ 2014లో పర్యావరణ విధ్వంసం, భద్రతా రిస్కుల కారణంగా రాట్ హోల్ మైనింగ్‌ను నిషేధించింది. ఈ నిర్ణయాన్ని అనంతరం సుప్రీం కోర్టు సమర్థించింది.

## ఎప్‌స్టీన్ కుంభకోణంపై బిల్‌గేట్స్ క్షమాపణలు

**వాషింగ్టన్ :** ప్రపంచవ్యాప్తంగా ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం సంచలనం సృష్టిస్తోంది. కుంభకోణం వ్యవహారంలో మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌కు సంబంధించిన పలు విషయాలు వెల్లడైలయ్యాయి. కుంభకోణంపై గేట్స్ స్పందించారు. ఎప్‌స్టీన్‌తో ఉన్న ప్రతీ క్షణానికి చింతిస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఆస్ట్రేలియా మీడియా సంస్థతో గేట్స్ మాట్లాడారు.


**ఈ-మెయిల్‌లో ఉన్నది నిజం కాదు..**

ఎప్‌స్టీన్ కోసం కేటాయించిన ప్రతీ క్షణానికి తాను చింతిస్తున్నానని తెలిపారు. అందుకు ఆయన క్షమాపణలు కోరారు. అయితే ఆ ఈ–మెయిల్‌లో ఉన్నది నిజం కాదని స్పష్టం చేశారు. అప్పుడు ఎప్‌స్టీన్ ఆలోచన ఏంటో తనకు కూడా తెలియదని చెప్పారు. ఏదోఒక రూపంలో అతడు తనను టార్గెట్ చేయాలని ప్రయత్నించాడా..? అని వ్యాఖ్యానించారు. సెక్స్ కుంభకోణం దర్యాప్తునకు సంబంధించి 30 లక్షల పేజీలను అమెరికా న్యాయశాఖ ఇటీవల రిలీజ్ చేసింది. ఇందులో బిల్‌గేట్స్ సంబంధించిన ఒక విషయం వెలుగులోకి వచ్చింది. గేట్స్ రష్యన్ మహిళలతో లైంగిక సంబంధాలు కొనిసాగించాడని, అందువల్ల ఆయన సుఖవ్యాధుల బారినపడ్డారని ఎప్‌స్టీన్ ఆరోపణలు చేశాడు.
2013లో తనకు తాను రాసుకున్న ఈ–మెయిల్‌లో అతడు ఈ విషయాలు ప్రస్తావించాడు. ఆ విషయం బయటపడకుండా ఉండేందుకు ఆయన మిలిందా మాజీ భార్యకు రహస్యంగా ఇచ్చేందుకు యాంటీబయాటిక్స్‌ను అడిగారని రాసుకొచ్చాడు. ఆ పరిణామాల తర్వాత తనతో ఉన్న ఆరేళ్ల స్నేహాన్ని బిల్‌గేట్స్ తెంచుకున్నాడని ఎప్‌స్టీన్ వెల్లడించాడు.

**ఈ-మెయిల్‌లోని అంశాలను ఖండించిన గేట్స్ బృందం..**

ఈ–మెయిల్‌లోని అంశాలను గేట్స్ బృందం తీవ్రంగా ఖండించింది. 30 పేజీల విడుదల తర్వాత బిల్‌గేట్స్ మాజీ భార్య మిలిందా స్పందించింది. తన వివాహంలో ఎంతో బాధించే కొన్ని విషయాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు బయటకు వచ్చిన వాటిపై సమాధానం ఇవ్వాల్సింది బిల్‌గేట్స్ అన్నారు. ఇక సమాధానం చెప్పాల్సింది తాను కాదన్నారు. బాధిత మహిళలకు న్యాయం లభిస్తుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల వివాహ బంధానికి స్వస్తి పలుకుతూ గేట్స్–మిలిందా దంపతులు 2021లో విడాకులు తీసుకున్నారు. ఎప్‌స్టీన్‌తో బిల్‌గేట్స్‌కు సంబంధాలు ఉండడం నచ్చని మిలిందా ఆయన నుంచి విడాకులు తీసుకున్నారని అప్పట్లో వార్తలు వచ్చాయి.

# తారల అసలు పేర్లు!



## మనోజ్ కుమార్

మనోజ్ కుమార్ అసలు పేరు హరి కిషన్ గిరి గోస్వామి. 2 4 7 1 9 3 7న పంజాబీ హిందూ సరస్వత్ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టారు. పదో ఏట తలిదండ్రులతో స్వస్థల మైన జండియాలా షేర్ ఖాన్ గ్రామం నుంచి దిల్లీ చేరారు. బి ఎ డిగ్రీ వచ్చాక 'షబ్నం' సినిమా చూసి దిలీప్ కుమార్ వలె హీరో కావాలనిపించి మనోజ్ కుమార్ గా పేరు మార్చుకుని బొంబాయి చేరారు. ఎన్నో ప్రయత్నాల తరువాత 1957లో 'ఫ్యాషన్' సినిమాలో చిన్న పాత్ర లభించింది. కొన్ని సినిమాల్లో అలా కొనసాగాక 1961లో 'కాంచ్ కి గుడియా' లో ప్రధాన పాత్ర చేసారు.ఆ ఏడాది తను చేసిన మరో మూడు సినిమాల ద్వారా గుర్తింపు రాలేదు.1962లో విజయ్ భట్ తీసిన 'హరియాలి ఔర్ రస్తా'లో మాలా సిన్హాతో నటించగా మంచి విజయం వచ్చింది. షాదీ, డా. విద్యా, గ్రహస్తి, పూలోం కి సేజ్ చిత్రాల ఘన విజయంతో మంచి గుర్తింపొచ్చింది.

భగత్ సింగ్ జీవితం మీద తీసిన 'షహీద్'లో నటించగా ఆ చిత్రం ఘన విజయంతోబాటు ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అభినం దనలు పొందారు. థ్రిల్లర్ మిస్టరీ చిత్రాలు ఓ కౌన్ థి, గుమ్ నామ్ లతో మరింత పేరొచ్చింది.

లాల్ బహదూర్ శాస్త్రి కోరికపై అయన నినాదం జై జవాన్ జై కిసాన్ ఆధారం చేసి 'ఉపకార్' దర్శకత్వం వహించి తీస్తే ఘన విజయం సాధించి, కేంద్ర ప్రభుత్వం నుంచి జాతీయ స్థాయిలో ద్వితీయ ఉత్తమ చిత్రం అయింది.రాజ్ కుమార్ తో నటించిన 'నీల్ కమల్', తన అభిమాన నటుడు దిలీప్ కుమార్ తో నటించిన 'ఆద్మీ' అద్భుత విజయాలు సాధించాయి.' పూరబ్ ఔర్ పశ్చిమ్ 'కి విదేశాల్లోను మంచి పేరొచ్చింది. దేశభక్తి, యాక్షన్ అంశాల మేళవింపుతో దర్శక నిర్మాతగా 'జైహింద్' 1999లో చివరి చిత్రం. 55 అద్భుత చిత్రాలు చేసిన మనోజ్ 44 2025న మృతి చెందారు.గీత రచయత, స్క్రీన్ రైటర్, దర్శక నిర్మాత అయిన భారత్ కుమార్ అనే మనోజ్ కుమార్ ని 1992లో పద్మశ్రీ, 2015లో దాదా సాహెబ్ ఫాల్కె అవార్డుల తో కేంద్ర ప్రభుత్వం గౌరవించింది. ఈయనకు పలు ఫిలిం ఫేర్ అవార్డులు లభించాయి. అనేక ప్రముఖ సంస్థలు ఈ నటుడు, దర్శకుడుని పలు అవార్డులతో గౌరవిం చాయి. షిరిడీలో షిరిడీ సంస్థాన్ ట్రస్ట్ ఈయన మీద గౌరవంతో మనోజ్ కుమార్ గోస్వామి రోడ్ 2011లో ఏర్పాటు చేసారు.

## సన్నీ లియాన్



చిన్నతనంలో టామ్ బాయ్ లా వుండే సన్నీ లియాన్ సిక్కు పంజాబీ కుటుంబంలో కెనడాలోన ఒంటారియాలోని సార్నియాలో 13- 5- 1981న జస్ పాల్ సింగ్ ఒహ్రా, బల్వంత్ కౌర్ దంపతులకు పుట్టింది. ఈమె అసలు పేరు కరంజిత్ కౌర్ ఒహ్రా. తలి దండ్రులతో మిచిగాన్ తరువాత కాలిఫోర్నియాకి మకాం మార్చింది. అక్కడ 2005లో తొలుత కెనడా, అమెరికా సినిమాల్లో, టీవీ సిరీస్ లో చేసింది. తన అన్న సందీప్ సింగ్ ని సన్నీ అని పిలుస్తుంటే సన్నీ అని తనే 2005లో పెట్టుకుని పెంట్ హౌస్ మేగజైన్ సంపాదక బృందం పెంట్ హౌస్ బేబీ అని పిలుస్తూంటే వారి కోరికపై లియాన్ జేర్చి సన్నీ లియాన్ అయింది.

2011లో మన దేశంలో బిగ్ బాస్ లో పాల్గొంది. రచయిత్రిగా రాసిన కథలు ప్రశంసలు పొందాయి. జంతు ప్రేమికురాలు ముఖ్యంగా కుక్కల కోసం సేవలు చేస్తోంది. 2012లో 'జిస్మ్ 2'హిందీ సినిమా చేసి నటిగా కొనసాగుతూ 2014లో తెలుగు సినిమా 'కరంట్ తీగ', తమిళ సినిమా 'వడై కరీ' సినిమాల్లో ప్రత్యేక గీతాల్లో నాట్య తారగా దక్షిణాదిలో అడిగిడింది. 2015లో కన్నడ చిత్రం డి కె, 2019లో మలయాళం సినిమా మధుర రాజా చేసాక మరాఠి, బెంగాలీ, నేపాలి, బంగ్లా సినిమాల్లో నాట్య తారగ అభిమానులను అలరిస్తోంది. మ్యూజిక్ వీడియోలు చేస్తోంది.

## కె.ఆర్.విజయ



కె.ఆర్.విజయ అసలు పేరు దైవ నాయకి. అసలు పేరుకు తగ్గట్టు దేవతా పాత్రలు అమ్మవారి పాత్రలు ఆమెకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చాయి."తన తండ్రి చిత్తూరు కి చెందిన తెలుగు వాడైన మెందా రామచంద్ర మిలిటరీ నుంచి రిటైరయ్యాక కొన్ని వ్యాపారాలతో నష్టపోయి నాటకాలపై ఆసక్తితో ఎమ్.కె. రాధా నాటక మండలిలో నటించేవారు. ట్రావంకూర్ కి చెందిన కున్నాం వల్లి కళ్యాణి కుట్టిని ప్రేమించి పెళ్లాడారు. 1921947న నేను నా తరువాత వత్సల, సావిత్రి పుట్టారు "అని ఒక ఇంటర్వ్యూలో నాతో చెప్పారు. పదో ఏట నుంచి డ్రామా ట్రూపులో నటిస్తూ నాట్య ప్రదర్శనలు ఇచ్చేది. మగలే వున్ సమాతు సినిమాలో చిన్న పాత్ర చేస్తుంటే ఎమ్.ఆర్. రాధ చూసి విజయ అనే పేరు పెట్టారు. తల్లి పేరు లోని కె తండ్రి పేరులోని ఆర్ కలిపి కె.ఆర్. విజయ కాగా ఈమె నాట్యం చూసిన జెమినీ గణేశన్ హీరోయిన్ కోసం వెదికే దర్శకుడు కె.ఎస్.గోపాలకృష్ణకు చెప్పగా 'కర్పగమ్' లో జెమినీ గణేశన్ కి నాయకిగా ఎంపిక చేసారు. 15111963న విడుదలై ఘన విజయం సాధించి విజయకు పేరు తీసుకుని రాగా నిర్మాత కె.ఎస్. శబరినాధన్ ఆ సినిమా లాభాలతో కర్పగం స్టూడియో మద్రాసులో నిర్మించారు. సర్వర్ సుందరం తో తెలుగు వారికి పరిచ యమై శ్రీ కృష్ణ పాండవీయం, పరమా నందయ్య శిష్యుల కథ, ఏకవీర, భలే తమ్ముడు, సిపాయి చిన్నయ్య, అసాధ్యుడు, కలసిన మనసులు, సూత్రధారులు, అష్ట లక్ష్మీ వైభవం, శ్రీ రామ రాజ్యం ఇలా పలు చిత్రాల్లో ప్రధాన పాత్రలు చేసింది. 'నమ్మ వీట్టు దైవమ్' లో 1972లో తొలిసారి భవాని పాత్రతో దేవతా పాత్రల్లో పేరు వచ్చింది. స్వంత విమానం వున్న తొలి నటి. తెలుగు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సుమారు 500 చిత్రాలు చేసిన ఈమెను నవ్వుల రాణి /పున్నాగై అరసి /తెర వేలుపు అని పిలుస్తారు.

## రాజ బాబు



హాస్య నటుడు నిర్మాతగా వెలుగొందిన రాజ బాబు అసలు పేరు పుణ్యమూర్తుల అప్పలరాజు. 20- 10- 1936న నర్సాపురం లో పుట్టి మండపేటలో చదివి రాజమండ్రి లో బడి పంతులు అయ్యాడు. మిమిక్రీ చేస్తూ, నాటకాల్లో నటించేవాడు. సినిమాల్లో జేరమని మిత్రులు డబ్బులు ఇస్తే ఫిబ్రవరి 1960లో మద్రాసు చేరితే సినిమా వేషాలు దక్కక, ఆకలితో అలమటిస్తూ నాటకాలను ఆశ్రయించాడు. దర్శకుడు అడ్డాల నారాయణరావు పిల్లలకి ట్యూషన్లు చెబుతూంటే ఆయన చేసే 'సమాజం'లో చిన్న పాత్ర దక్కింది. భీష్మ, పరువు ప్రతిష్ట వంటివి చేసాక సత్య హరిశ్చంద్ర, పరమానందయ్య శిష్యుల కథ తో పేరొచ్చింది. డబ్బింగ్ ఆర్టిస్ట్ కూడా అయ్యాడు. రాజబాబు ఈ సినిమాలో వున్నాడా అని పంపిణీదార్లు, హీరో హీరోయిన్లు అడిగే స్థాయికి ఎదిగాడు. శతాబ్దపు హాస్య నటుడనిపించు కున్నాడు. అధిక దాన ధర్మాలు చేసేవాడు. రాజబాబు రమాప్రభలకు మంచి హాస్య జంట అనే పేరొచ్చింది. తన పుట్టినరోజు నాడు ఎవరినో ఒకరిని సన్మానించేవాడు. సావిత్రి కేరీర్ మసక బారుతూంటే 'అక్కా' అని బలవంతంగా ఒప్పించి సన్మానం చేసాడు.

కోరుకొండలో జూనియర్ కాలేజీ, రాజమండ్రిలో పారిశుద్ధ కార్మికులకు మంచి కాలనీని స్వంత డబ్బుతో ఏర్పాటు చేసాడు. 'తిరుపతి, మనిషి రోడ్డున పడ్డాడు' చిత్రాలు నిర్మించాడు. రాజమండ్రిలో ఈ పొట్టి వాడికి 9 అడుగుల కాంస్య విగ్రహం నిర్మిస్తే ప్రారంభం రోజు ఒక తిరునాళ్ళు అయింది. 589 సినిమాల్లో నటించి, జరదా కిళ్ళి, తాగుడు వల్ల గొంతు కేన్సర్ తో 14- 2- 1983న మృతి చెందాడు.



- వి.ఎస్.ఆర్. కేశవరావు
సెల్: 9989235320

(ఇంకా వున్నారు)



## అల్లు శిరీష్ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్

నటుడు అల్లు శిరీష్ ఓ ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. తాను ప్రేమించిన నయనికను మార్చి 6న వివాహం చేసుకోనున్నారు. దుబాయ్‌లో జనవరి 30, 31 తేదీల్లో ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. సంబంధిత వీడియోను షేర్ చేశారు శిరీష్. అల్లు అర్జున్ కుటుంబం, బంధువులు, శిరీష్ స్నేహితులు సెలబ్రేషన్స్‌లో పాల్గొన్నారు.



## 13న స్కై చిత్రం రిలీజ్



ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'స్కై' చిత్రం వాయిదా పడినట్లు మూవీ టీమ్ అఫీషియల్‌గా ప్రకటించారు. ఫిబ్రవరి 6న ఈ మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రావాల్సి ఉండగా.. కొన్ని అనివార్య కారణాల చేత వాయిదా పడినట్లు తెలిపాడు. అలాగే కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ.. ఓ పోస్టర్ విడుదల చేశారు. ఫిబ్రవరి 13న 'స్కై' చిత్రం రిలీజ్ చేస్తుండగా.. విడుదల చేసిన పోస్టర్‌లో హీరో, హీరోయిన్ రొమాంటిక్ స్టిల్ ఆడియన్స్ ను ఆకట్టుకుంటోంది. మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని వేలార్ ఎంటర్‌టైన్‌మెంట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మి గుంటక, మురళీ కృష్ణంరాజు, పృధ్వీ పెరిచర్ల నిర్మిస్తున్నారు. పృధ్వీ పెరిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో శివ ప్రసాద్ అనే కొత్త మ్యూజిక్ డైరెక్టర్ ఇండస్ట్రీ కి పరిచయమవుతున్నారు. ప్రమోషనల్ కంటెంట్‌తో పాటు లిరికల్ సాంగ్స్‌తో మంచి ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా 'స్కై' మూవీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.

## కన్నీరు పెట్టుకున్న భూమిక

భూమిక చాలా కాలం తర్వాత 'యుఫోరియా' అనే సోషల్ థ్రిల్లర్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి గుణశేఖర్ దర్శకత్వం వహించగా.. ఇందులో గౌతమ్ మీనన్, సారా అర్జున్, పృథ్వీరాజ్ కీలక పాత్రలో నటించారు. ఈ సినిమాను నీలిమ గుణ నిర్మించారు. షూటింగ్ పూర్తి చేసుకుని ఫిబ్రవరి 6న విడుదలకు సిద్ధమైంది. ఈక్రమంలో.. తాజాగా, మూవీ మేకర్స్ 'యుఫోరియా' ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఇక ఇందులో పాల్గొన్న భూమిక ఎమోషనల్ స్పీచ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ సందర్భంగా భూమిక మాట్లాడుతూ.. 'యుఫోరియా'లో తన పాత్ర చాలా బరువైనదని తెలిపింది. షూటింగ్ సమయంలో అనేక రాత్రులు నిద్ర పట్టలేదని, పాత్రలోని భావోద్వేగాలు తనను వెంటాడాయని చెప్పింది. "అర్ధరాత్రి 1 గంట, 2 గంటల సమయంలో నిద్రలేచి ఆ పాత్ర గురించే ఆలోచించేదాన్ని.



## నాకెంతో గర్వంగా ఉంది

బాలీవుడ్ స్టార్ నటి రవీనా టాండన్ కూతురు రాషా తడాని కేవలం నటనకే పరిమితం కాకుండా, సింగింగ్‌లోనూ తన సత్తా చాటుతోంది. అభయ్ వర్మతో కలిసి నటిస్తున్న 'లైకీ లైకా' చిత్రంలో ఆమె స్వయంగా ఒక పాట పాడి యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఈ పాట విడుదలైన తర్వాత నెటిజన్ల నుంచి మంచి రెస్పాన్స్ రావడమే కాకుండా,

టాలీవుడ్ సూపర్ స్టార్ ప్రభాస్ నుంచి ప్రశంసలు దక్కడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈక్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాషా తడాని ఆసక్తికర కామెంట్స్ చేసింది. "నాకు సంగీతం, నృత్యం, నటన అంటే చాలా ఇష్టం. ఐదేళ్ల వయసులో నేను గులాం ముస్తఫా ఖాన్ కుమారుడైన ఖాదిర్ ముస్తఫా ఖాన్ వద్ద హిందుస్తానీ శాస్త్రీయ సంగీతంలో శిక్షణ ప్రారంభించాను. నేను జాజ్ సంగీతం కూడా నేర్చుకున్నాను.

## మార్చిలో ఉస్తాద్.. ఏప్రిల్‌లో పెద్ది

మొదట బాబాయ్ సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ్'... ఆ తర్వాత అబ్బాయ్ సినిమా 'పెద్ది'... వరుస నెలల్లో థియేటర్లలో సందడి చేయనున్నాయి. ఈ రెండు సినిమాల విడుదల తేదీలు బుధవారం అధికారికంగా ఖరారయ్యాయి. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా.. హరీశ్‌శంకర్ తెరకెక్కిస్తోన్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రమిది. దేవిశ్రీప్రసాద్ స్వరాలు సమకూర్చుతున్నారు. ఇప్పటికే చిత్రీకరణని పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్ని చేసుకుంటోంది. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ హరీశ్ కలయికలో రూపొందుతున్న చిత్రమిది. మార్చి 26న అసలు సిసలైన పవర్‌స్టార్ వేడుకకు సిద్ధంగా ఉండండంటూ అభిమానులకు పిలుపునిచ్చింది చిత్రబృందం. ఇక 'పెద్ది' విషయానికొస్తే... మొదట ఈ సినిమాని మార్చిలోనే విడుదల చేయాలనుకున్నారు. అయితే చిత్రీకరణతోపాటు, నిర్మాణానంతర పనులకు మరికొంత సమయం అవసరం కావడంతో, ఏప్రిల్ 30న విడుదల చేయాలని సినీ వర్గాలు నిర్ణయించాయి. బుధవారం కొత్త తేదీని అధికారికంగా ప్రకటించాయి. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో.. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంక సతీశ్ కిలారు నిర్మిస్తున్న చిత్రమిది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. ఇందులో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ స్వరకర్త. 'పెద్ది' వచ్చే తేదీ మారిందేమో కానీ అతని పట్టుదల ఎప్పటికీ మారదని చిత్ర బృందం తెలిపింది.





Printed, Published and Owned by POLOJU SRINIVASA CHARY, and Printed at SURYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya.yadadri@gmail.com